# మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com    epaper.manananationalistvoice.com








ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 102 | ఆదివారం 08 - మార్చి - 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం


## 20వ శతాబ్దంలో మహిళా దినోత్సవానికి బీజం

### - మహిళల సమానత్వం కోసం జరిగిన పోరాటం

**న్యూఢిల్లీ,మార్చి7 మన నేషనలిస్ట్ వాయిస్**

మార్చి 8 మహిళలకు అంకితమైన రోజు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ.. లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలు సాధిస్తున్నారు.. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.

## మహిళల హాకీకి మహత్తర ఏర్పాట్లు

### - అంతర్జాతీయ టోర్నీలకు కేరాఫ్ గా హైదరాబాద్

### - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి7 మన నేషనలిస్ట్ వాయిస్**




మన జాతీయ క్రీడ అయిన హాకీ కి పునర్వైభవం తెచ్చేందుకు, హాకీ లో మహిళల భాగస్వామ్యం పెంచడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు వరల్డ్ మహిళల హాకీ క్వాల్గి÷రైగ్ మ్యాచ్ లను గచ్చిబౌలిలో నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళల హాకీ క్వాల్గి÷యింగ్ టోర్నమెంట్ సందర్భంగా ఈ రోజు గచ్చిబౌలి స్టేడియంలో ఈ పోటీలో పాల్గొంటున్న ఎనిమిది జట్ల కెప్టెన్లతో కలిసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు.



## శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

### - లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత

### - 130 మంది మావోయిస్టులు లొంగుబాటు

### - గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్


**హైదరాబాద్,మార్చి7 మన నేషనలిస్ట్ వాయిస్**

శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ

**హైదరాబాద్,మార్చి7 మన నేషనలిస్ట్ వాయిస్**

మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీ పై వెళుతున్న జిష్ణు దేవ్ వర్మని లోక్ భవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలను పంచుకున్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్ధిలో భాగమైనందుకు అభినందించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు. తెలంగాణకు శుక్లా రానున్నారు.



## ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

### ● ఇరాన్ ప్రోద్బలంతో రంగంలోకి ఆసిఫ్ మర్చంట్

### ● పాకిస్థానీని దోషిగా తేల్చిన స్థానిక కోర్టు

**న్యూయార్క్,మార్చి7 మన నేషనలిస్ట్ వాయిస్**

డోనాల్ట్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన కేసులో పాకిస్థానీ వ్యక్తిని అమెరికా న్యాయశాఖ శుక్రవారం దోషిగా తేల్చింది. ఇరాన్ ఆదేశాల ప్రకారం అతను అమెరికా రాజకీయ వేత్తలను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు అమెరికా న్యాయశాఖ ఆరోపించింది. నిందిత వ్యక్తిని ఆసిఫ్ మెర్చంట్‌గా గుర్తించారు. 2020లో ఇరాన్ మిలిటరీ నేత ఖాసిమ్ సొలేమని హత్యకు ట్రంప్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో పాటు కొందరు అమెరికా నేతలను హత్య చేయాలని ఆసిఫ్ మెర్చంట్ ప్లాన్ చేశారు.



## మహిళల రక్షణ సమాజం బాధ్యత

### ● ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు

### ● మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి

### ● స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి7 మన నేషనలిస్ట్ వాయిస్**

మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది.సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు.

## రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

### - మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా

### - కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు

**కరీంనగర్,మార్చి7 మన నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంట లకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు.

## ఈ సీజన్‌లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు

### - వాడగాలులు వీచే అవకాశం

### - అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరిక

**హైదరాబాద్,మార్చి7 మన నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతున్నది. ఈ సీజన్‌లోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకావం ఉందని వాతావరణ శృాఖ హెచ్చరించింది. తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశమున్నదని హెచ్చరించింది.రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు పెరుగనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ సూచించింది.

# సీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ఆల్ ది బెస్ట్" కార్యక్రమం









**పెద్ద అడిశర్లపల్లి మార్చి07 మన నేషనలిస్ట్ వాయిస్**

దేవరకొండ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని "ఆల్ ది బెస్ట్" కార్యక్రమం పీ.ఏ.పల్లి మండల పరిధిలోని కేజీబీవీ, జడ్పీహెచ్ఎస్ మరియు మోడల్ స్కూల్‌లలో నిర్వహించారు.మోడల్ స్కూల్‌లో జరిగిన ఫేర్‌వెల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలిగిరి మాట్లాడుతూ, ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు కలిసి చదువుకున్న విద్యార్థులు పాఠశాల విడిచి కళాశాలకు వెళ్తున్న ఈ సందర్భంలో తమ గురువులు, సహపాఠులు, జూనియర్ విద్యార్థులతో ఉన్న మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, పీఏ పల్లి మండల ఎంఈఓ వెంకటయ్యతో కలిసి సీఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలిగిరి మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. మహిళలు విద్యా రంగంలో చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం "ఆల్ ది బెస్ట్" కార్యక్రమం భాగంగా ఎంఈఓ వెంకటయ్య చేతుల మీదుగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ఎగ్జామినేషన్ మెటీరియల్ అందజేశారు. అలాగే పదో తరగతిలో 10/10 గ్రేడ్ సాధించిన విద్యార్థులకు రూ.10,000 బహుమతి అందజేస్తామని ఫౌండేషన్ చైర్మన్ ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనయ్య, కేజీబీవీఎస్ఓ ఉమాదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వినీష్ కుమారి, విజయ్ భాస్కర్, సునీత, ఫౌండేషన్ సభ్యులు అచ్యుత్ కుమార్, మదార్ శంకర్, మిషన్ 108 మీడియా చీఫ్ ఎడిటర్ ముండ్లగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం

- సుజాతనగర్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు- ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు : జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 07.**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ వైద్యులు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఈ వైద్య శిబిరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రక్తపరీక్షలు, కీళ్ల సమస్యలకు సంబంధించిన పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రజలు చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు.అవసరమైతే రోగులను కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి అక్కడ అందుబాటులో ఉన్న అన్ని ప్రధాన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్, ఎక్స్-రే వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నందున అవసరమైన వారికి అక్కడ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలను దశల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు సుజాతనగర్, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిరోజు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చొప్పున ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు.

ఈ వైద్య శిబిరాలలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెంటల్, ఆప్తమాలజీ వంటి ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఈ ఉచిత వైద్య శిబిరాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, తాసిల్దార్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంపీడీవో భారతి సంబంధిత శాఖల అధికారులు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# భద్రాచలం కేంద్రంగా ఎలాంటి పరిమిషన్ లేకుండా లేబర్ ఏజెంట్లుగా చలామణి అవుతూ ఆదివాసీలను ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు తరలిస్తున్న ముఠా

- భద్రాచలంలో జి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర
- మానవ హక్కుల జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 07.**

భద్రాచలం కేంద్రంగా గత కొన్ని సంవత్సరాల నుండి చతిస్గడ్ ఒడిశా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి ఆదివాసీలను పని పేరుతో భద్రాచలం చుట్టుపక్కల నుండి ఉన్నటువంటి ఎలాంటి పర్మిషన్ లేకుండా భద్రాచలం బస్టాండ్ కేంద్రంగా ఒక ముఠాగా ఏర్పడి లేబర్ లైసెన్సులు లేకుండా అమాయక ఆదివాసులు పంపిస్తూ వారి శ్రమను దోచుకుంటూ ఆదివాసులలో ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై లేబర్ యాక్ట్ ప్రకారంగా మరియు ఏజెన్సీ చట్టాల ప్రకారంగా చర్యలు తీసుకొని ఇలాంటి లైసెన్స్ లేని వల్ ఈగల్ లేబర్ ఏజెంట్లను జిల్లా లేబర్ అధికారులు దృష్టి సారించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.బోరు పనుల పేరుతో ఇటుకల పని తాపీ మేస్త్రి ఇతరత్రా పనులతో ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లి పని చేయించుకొని పనికి తగ్గట్టుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తూ మరియు కొన్ని సంఘటనలో ప్రమాదవశాత్తు చనిపోయినా కానీ శవమును ఇంటికి రానీయకుండా బంధువులకు అప్పచెప్పకుండా మాయ చేసిన సంఘటనలు కూడా జరిగాయని. భద్రాచలం ఏజెంట్లు డైరెక్ట్‌గా పని ఓనర్ తో ఒప్పందం కుదురుకొని ఆదివాసుల చేసిన శ్రమ పనిని వారి యొక్క అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ చేయించుకుని అమాయక ఆదివాసులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటన కూడా జరగాయని స్పష్టం చేశారు.

కావున లైసెన్స్ లేకుండా లేబర్ ఏజెంట్లు షలామణి అవుతున్న వారిపై జిల్లా లేబర్ అధికారులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# "దేవుడ్పల్లి"లో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క

**చెన్నారం 7మార్చ్( మన నేషనలిస్ట్ వాయిస్ )**

సిర్పూర్ (యు) మండలం దేవుడ్పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పేదలకు గృహం అనే కలను నెరవేర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా వినియోగించుకొని ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అధికారులు కూడా పనులపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామ ప్రజలతో మాట్లాడిన సుగుణక్క, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు

- -హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, కౌన్సిలర్లు, నాయకులు
- -గ్రంథాలయం, తరగతి గదులు, ప్రయోగశాలలు శుభ్రం చేయించిన ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్-బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఎవరికి వారు శుభ్రత పాటించాలని పిలుపు

**జన్నారం ఏడు7(మన నేషనలిస్ట్ వాయిస్)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 10 రోజులపాటు చేపట్టనున్న వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మొదటి రోజైన శుక్రవారం కళాశాలలో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించి వివిధ కమిటీలు ఏర్పాటు చేశారు. రెండవ రోజు శనివారం కళాశాల గ్రంథాలయం, తరగతి గదులు, ప్రయోగశాలలు శుభ్రం చేయించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి, కౌన్సిలర్లు నీలి హారిక, శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావ రమేష్ బాబు తదితరులు హాజరయ్యారు. ప్రజలంతా పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలని చైర్పర్సన్ స్వాతి పిలుపునిచ్చారు.

**-సంస్థాగత బలోపేతానికి కృషి**

ఆయా గదులను సమగ్రంగా శుభ్రం చేయించడంతోపాటు వివిధ విభాగాల నుండి వ్యర్థ పదార్థాలను, తుక్కును తొలగించినట్లు ప్రిన్సిపాల్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరికివారు శుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మరియు గ్రంథాలయ ఇన్చార్జి మేడ తిరుపతి, మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి, కౌన్సిలర్లు నీలి హారిక, శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావ రమేష్ బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.








# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**సుల్తానాబాద్, మార్చి-07 మన నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్,మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం సుగ్లాంపల్లి మున్సిపల్ ఒకటవ వార్డులో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, వార్డు కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజ మల్లయ్య, కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, బాకం సాయికుమార్, ఊట్ల వరప్రదీప్ చింతల రాజు, టికే ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరి శెట్టి,శ్రావణి రాకేష్,సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్, దుగ్యాల సంతోష్ రావు, శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..




# రైతులకు రైతు భరోసా ఇవ్వాలని నిరసన






## - ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్

## - బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్

**దండేపల్లి మార్చ్-07(మన నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపల్లి దివాకర్ రావు అధ్యక్షతనరైతులకు మద్దతుగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన మూడు విడుదల రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండల కేంద్రంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ గారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతుకులకు ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు ఎకరాల లోపు మాత్రమే రైతు భరోసా ఇచ్చి,మిగతా రైతులకు అన్యాయం చేశారని తెలిపారు రైతులకు వెంటనే ఎగ్గొట్టిన మూడు విడుదల రైతు భరోసాని వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యేటప్పటికి రైతు భరోసా పూర్తిగా విడుదల చేయాలని లేదంటే మంచిర్యాల నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల పక్షాన కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని వారు తెలిపారు రైతులకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని రైతుల కోసం పోరాడడానికి ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్ దండేపల్లి మాజీ వైస్ ఎంపీపీ అనిల్ లక్షెట్టిపేట మాజీ ఐజమీా చైర్మన్లు కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,తిప్పని లింగయ్య మరియు సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టు సంఘాల పేరు చెప్పుకొని చలామణి అవుతున్న నాయకులారా!!

## - ఖబర్దార్ మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు!!

**మన నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లాలో జర్నలిస్టులు పలుసంఘాల పేర్లు చెప్పుకొని చలామణి అవుతూ ఆ సంఘంలో పనిచేస్తున్న నాయకులారా!! మీ సంఘంలో నాయకుడికి సమస్య వచ్చినా పట్టించుకోని నాయకులారా!! మీ.. నాయకత్వమే బంద్ చేయాలి గల్లి నుండి జిల్లా వరకు పలు సమస్యల మీద ప్రజలు వస్తే మీరు కావలసిన పైకం ఇస్తే మాత్రం ఓకే అంటున్నారని పలువురు బాధితులు చెబుతున్నారు సంఘాల్లో పనిచేసేది ఎందుకు జర్నలిస్టుల సంఘాలు ఉన్నది ఉన్నట్టుగా రాసినప్పుడే ఏ వ్యక్తి అయినా సమస్య వచ్చినప్పుడే లీడర్ దగ్గరికి వస్తారూ లీడర్ అమ్ముడపోతే సంఘంలో పనిచేసే వ్యక్తి ఎవరి దగ్గరికి పోవాలి!!..తల్లిపాలు తాగి తల్లి రొమ్ము కొట్టే ఈ సంఘం నాయకత్వాలను వదిలేయండి నిజాయితీగా పని చేసే సంఘంలో పని చేయండి లేకపోతే మీ పదవులకు రాజీనామా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు కొంతమంది ప్రజలు మీ దగ్గరకు వచ్చి వాళ్ళ సమస్యలు మీకు చెప్పిన మీరు పట్టించుకోని సందర్భంలో వాళ్లు వేరే పత్రికా మిత్రులను ఆశ్రయించిన సందర్భంలో . వాళ్లతో మాట్లాడి ఈ పద్ధతి కరెక్ట్ కాదని పలు సంఘాల నాయకులు ప్రజలు బాధాకరం వ్యక్తం చేశారు దయచేసి ఇప్పటికైనా జర్నలిస్టు సంఘాల నాయకులారా మారండి




# చిన్నదగడ గ్రామ రైతు వేదిక లో వార్డు మెంబర్ల ట్రైనింగ్ కార్యక్రమం పూర్తి

## - మండల ఎంపీడీవో సువర్ణ ఆదర్శ్ గౌడ్

## -మండల ఎంపీవో రామస్వామి

**చిన్నంబావి మండలం మన నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతనంగా గెలుపొందిన వార్డు మెంబర్లకు ప్రభుత్వ ఆదేశానుసారం ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, మండల పంచాయతీ అధికారి రామస్వామి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండలంలోని కొన్ని గ్రామాలను మొదటి విడత, కొన్ని గ్రామాలను రెండో విడతగా, ఎంపిక చేయడం జరిగింది. మొదటి విడత 8 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 78 మంది వార్డు సభ్యులకు చిన్నదగడ గ్రామ రైతు వేదిక లో వార్డు మెంబర్లకు ఐదు రోజులపాటు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు విజయవంతంగా ముగిసింది. అలాగే రెండో విడత 9వ తారీకు నుంచి 13వ తారీకు వరకు రెండో విడత 9 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 78 మంది వార్డు మెంబర్లకు పెదమారుర్ గ్రామ రైతు వేదిక నందు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడును. కావున 9 గ్రామాల వార్డు మెంబర్లు ఇట్టి ట్రైనింగ్ కార్యక్రమం సద్వినియోగం చేసుకొనగలరు అని తెలియజేస్తున్నాము. ఈ గ్రామ పంచాయతీలు లక్ష్మీపల్లి, చిన్నంబావి, పెదమారుర్, కొప్పునూరు, చిన్నమారుర్, వెల్టూరు, అయ్యవారిపల్లి, కాలూరు, చెల్లెపాడు, ఈ తొమ్మిది గ్రామాల వార్డు మెంబర్లకు సోమవారం నుండి ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడును. అందరు వార్డు సభ్యులు విచ్చేసి ఇట్టి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోగలరని ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, మండల పంచాయతీ అధికారి రామస్వామి కోరడమైనది.



# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## - ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి పిలుపు

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం దామన్ గూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల దామన్ గూడ గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మడావి గుణవంత్ రావు అధ్యక్షతన గ్రామ పటేల్ దుర్వ మోతీరాం ఇంటి ఆవరణలో జరిగిన యువకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు అపరిమిత వేగంతో నడపటం వలన చాలా మంది యువకులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, ముఖ్యంగా గోండు యువకులు ఈ ప్రమాదాలలో ఎక్కువగా తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్త పరిచినారు. వాహన చోదకులు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సంబంధిత వాహన పత్రాలను కూడా వెంట ఉంచుకోవాలని ఆయన సూచించారు. మన ప్రాణాలకు మనమే బాధ్యులమని, వాహనాలు నడుపుతున్న సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఆయన హితవు పలికినారు. చాలామంది యువకులు సెల్ ఫోన్లకు బానిసలవుతు చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని సెల్ ఫోన్లను అవసరం మేరకే వాడుకోవాలని ఆయన తెలిపినారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తునందున చదువు మీద దృష్టి సారించాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూప్ ను తెలుసుకొని ఉండాలని, అత్యవసర సమయములలో ఇతరులకు రక్త దానం చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసుల కొరకు రాజ్యాంగంలో కల్పించబడిన ప్రత్యేక హక్కులు, చట్టాల గురించి తెలుసుకొని ఉండాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మర్స్కో ల రాంచందర్, మహాజన్ కొడప నాందేవ్, సేడ్మాకి భారత్, సిడం సుంగు, కొడప సుభాష్, మడావి సురేందర్ వెలది చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ లేనిదే మనుగడ లేదు

## - మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## - కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే మేఘారెడ్డి

**మన నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వనపర్తి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తొలి సంతకం రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆఫీసులో ఉచితంగా ప్రయాణం చేసేందుకు సంబంధించిన దస్త్రంపై చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీలకు మహిళలనే చైర్ పర్సన్ గా ఉండేలా చేశారని ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తులు కుట్టేందుకు మహిళా సంఘాలకు అప్పగించారని నేడు విద్యార్థులకు దుస్తులు తయారీలో మహిళలు ఎంతో ఆర్థిక స్వావలంబన పొందుతున్నారని పేర్కొన్నారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనం సైతం మహిళలు ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

అన్నింటికీ మించి ఆర్టీసీ బస్సులో కొనుగోలులో మహిళలను భాగస్వామ్యంలో బస్సులను కొనుగోలు చేసి నెలకు 70000 రూపాయల ఆదాయం వచ్చేలా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

ఎలాంటి తనకా లేకుండా ఒక్కో మహిళలకు 20 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అని చెప్పారు.

హైదరాబాదులోని శిల్పారామం వద్ద వేల కోట్ల విలువగల రెండు ఎకరాల స్థలంలో మహిళల ఉత్పత్తులను ఏర్పాటు చేశారని దాంతో స్వయం ఉపాధి ఎంచుకున్న మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.

గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సమైక్యల ద్వారా ఏర్పాటు చేయించి తద్వారా వచ్చే కమిషన్లతో మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

మహిళల పేరునే ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుని రేషన్ కార్డులు జారీ చేస్తుందని ఆయన తెలిపారు.

దాంతోపాటు మహిళలకు 10 లక్షల బీమా సౌకర్యం సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని ఇట్టి సౌకర్యాన్ని ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

రుణం పొందిన మహిళలు ఎవరైనా మరణిస్తే వారికి సంబంధించిన రుణమాఫీ చేసేందుకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన వివరించారు.

మహిళల పేరు నే డీజిల్ బంకుల ఏర్పాట్లు చేస్తుందని వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మండల కేంద్రంలో మహిళల పేర్లు మొదటి డీజిల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

మహిళా నిర్వహణలో సోలార్ ప్లాంట్ లు ఏర్పాటుచేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.

ఈ విధంగా మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని మహిళలు స్థిరపడితే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని ఆలోచించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మహిళలకు పెద్దపీట వేస్తోందని చెప్పారు.

తల్లిగా భార్యగా చెల్లిగా అక్కగా అనేక రూపాల్లో మహిళా తన శక్తిని నిరూపించుకుంటుందని అలాంటి మహిళ గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు.



అభివృద్ధి అంటే ఇలా ఉంటుందని వనపర్తిలో గత 50, 60 సంవత్సరాల క్రితమే పైసలు ముద్రించే ముద్రణ యంత్రం ఉండేదని

సెంట్రల్ లైటింగ్ సిస్టం కూడా ఉండేదని, నిజాం కాలంలోనే వనపర్తి లో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయబడిందని.

గతంలో ఉన్న కొందరు వనపర్తిని పూర్తిగా తామే అభివృద్ధి చేశారని చెప్పడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు.

ఈ సందర్భంగా వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికైన మహిళా కౌన్సిలర్ల అందర్నీ ఆయన శాలువాలతో సత్కరించి గౌరవించారు.

అనంతరం మున్సిపాలిటీ వర్కర్ల పని చేసే మహిళలను శాలువాలతో సన్మానించి అభినందించారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మహిళ ఆర్ పి లు తదితరులు

# సబ్ ప్లాన్ నిధుల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- మారుపాక అనిల్ కుమార్
- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శలి

**మన నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో దళితులు, ఆదివాసుల అభివృద్ధి కోసం కేటాయిస్తున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ, ఆ నిధులు నిజంగా దళితులు అభివృద్ధికే ఖర్చవుతున్నాయా లేదా అన్న విషయంపై స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) వనపర్తి జిల్లా రెండవ మహాసభ అజ్జపాడు భాస్కర్ అధ్యక్షతన సీపీఐ జిల్లా కార్యాలయం లో సమావేశం జరిగింది. ఈ సమావేశం కు అతిథిలు గా సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి లక్ష్మీపతి హాజరైనారు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు సబ్ ప్లాన్ చట్టం ప్రకారం దళితులు, ఆదివాసుల జనాభా శాతానికి అనుగుణంగా నిధులు కేటాయించి, ఆ వర్గాల విద్య, ఉపాధి, ఆరోగ్యం, గృహాలు, భూమి పంపిణీ వంటి రంగాల్లో అభివృద్ధి కోసం ఖర్చు చేయాలి. కానీ అనేక శాఖలు ఈ నిధులను ఇతర పథకాల కింద చూపించడం లేదా ఖర్చు చేయకుండా నిల్వ చేయడం జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు.దళితులు ఇంకా విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో తీవ్ర వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో సబ్ ప్లాన్ నిధులు వారికి అత్యంత అవసరమని ఆయన చెప్పారు. అయినప్పటికీ ఈ నిధుల వినియోగంలో ప్రభుత్వం పారదర్శకత పాటించకపోవడం రాజ్యాంగ




స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.
అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గత సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన మొత్తం నిధులు, ఖర్చు చేసిన మొత్తం, మిగిలిన నిధులు మరియు అవి ఏ పథకాలపై ఖర్చు అయ్యాయన్న వివరాలతో కూడిన పూర్తి స్థాయి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.అలాగే సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లింపులు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, దళితులు మరియు ఆదివాసుల అభివృద్ధికి ఈ నిధులు పూర్తిగా వినియోగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. లేదంటే దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.రవీందర్,ఏ.భాస్కర్,మోష, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్ ,శ్యాంసుందర్, భరత్, శాంతమూర్తి, గాంధీ, డంగు కురుమయ్య ,శేఖర్, శివకుమార్, వి.రాములు,చిన్న కురుమన్న, సహదేవుడు, చంద్రయ్య, రాంబాబు, ఇజ్రాయిల్,సౌలు,శివ, అశోక్,వెంకటయ్య, శ్రీరామ్, వంశీ,గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గిరిజన జీవన విధానంపై ప్రత్యేక అవగాహనా

**దండేపల్లి మార్చ్-07(మన నేషనలిస్ట్ వాయిస్ )**

దండేపల్లి మండలం లోని గుడిరేవు, మోకాసిగూడ మరియు బిక్కనగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మన పరిసరాల విజ్ఞానం లోని అడవుల పై అవగాహన మరియు గిరిజనులు జీవన విధానం సాంస్కృతి సాంప్రదాయాలపై ప్రత్యక్ష అవగాహన కొరకు ఉట్ల బీట్ పరిధిలోని అడవులను మరియు గిరిజన గూడెంను సందర్శించి విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం జరిగింది. అడవుల రకాలు అడవులలోని చెట్ల రకాలు, జంతువుల జీవన విధానం , వేసవి కాలంలో అడవుల సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తల పై డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సాగరిక విద్యార్థులకు సవివరంగా వివరించారు. అనంతరం ఊట్ల గ్రామంను సందర్శించి గిరిజనుల జీవన విధానం వారి యొక్క సాంస్కృతి సాంప్రదాయాలపై ప్రత్యక్ష అవగాహన ఏర్పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బుచ్చన్న, ప్రేమ్ సాగర్ , సురేష్, గంగాధర్ ఉపాధ్యాయురాలు శ్యామల, దేవకి, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ప్రమీల, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ధనలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప విద్యార్థులు పాల్గొన్నారు.



# నిషేధిత అలివి వలలతో మత్స్య సంపదను కొల్లగొడుతున్న దళారులు

## - చిన్నంబావి దళారుల సహాయముతో నిషేధిత అలివి వేట

**చిన్నంబావి మండలం మన నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని కృష్ణానది నది పరివాహ ప్రాంతంలో గడ్డ బస్వాపూర్, బెక్కెం, గూడెం, పెద్ద మారూర్, చిన్న మారూర్, వెల్లటూరు, అయ్యవారిపల్లి, కాలూర్, చెల్లెపాడు, ఈ గ్రామాల శివారులోని పదుల సంఖ్యలో నిషేధిత అలివివులలో వేట కొనసాగిస్తున్న ఆంధ్ర జాలర్లు. చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న దళారులు ఆంధ్రజాలర్లను తీసుకువచ్చి కమిషన్ల కొరకు నిషేధిత అలివివలలతో చాపల వేట కొనసాగిస్తున్నారు. మత్స్య సంపదను నిషేధిత అలవి వలలతో పట్టపగలే చిన్న చేపల సైతం వేటాడి వేటాడి కొల్లగొడుతున్న ఏజెంట్ స్మగ్లర్లు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడంలో భాగంగా నది పరివాహక ప్రాంతాల్లోనూ చెరువులలోనూ, కుంటలలోనూ, చేప పిల్లలను వదిలి వాటిని పెంపు చేసుకొని మత్స్యకారులను వారి జీవనోపాధిని మెరుగుపరిచే క్రమంలో మత్స్యశాఖను అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలన్న నిర్ణయంతో కోట్లలాది రూపాయలతో చేప పిల్లలను కొనుగోలు చేసి నదులలో పెంచుతుంటే మత్స్యకారుల జీవితాలను బ్రతుకు తెరువును ఆగమయ్యే విధంగా కేజీ కన్నా పెద్ద చేపలు కాకుండా చిన్న, చిన్న, గుడ్డు చేప పిల్లలను సైతం నిషేధిత అలవి వలలతో పట్టి వేస్తున్నారంటూ స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికేతరులు కొంత మంది అధికార పార్టీ నాయకుల కను సన్నాల్లలో స్థానిక మండల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మరియు మత్స్య



శాఖ అధికారులకు మత్స్య సంపద కొల్లబడుతున్న స్మగ్లర్లు ఇచ్చే ముడుపులకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు. అలవి వలలు నిషేధము ఉన్న స్థానిక అధికారులు పట్టపగలు అలవి వలలతో గుడ్డు చేపలను పట్టపగలే ఎండబెట్టి రాశులు పోస్తు వాహనాల ద్వారా ఇతర ప్రదేశాలకు తరలిస్తూ ఉన్న అధికారులు ఎందుకు చర్య తీసుకుంట లేరని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యశాఖ అధికారులను, రెవెన్యూ అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని, స్థానికులు మత్స్యకారులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదనతో ముక్తకంఠంతో విమర్శిస్తున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో రాణించాలి

**బుగ్గారం మార్చి7 (మన నేషనలిస్ట్ వాయిస్)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా రాణించాలని ఎంపీడీవో సుమంత్ పేర్కొన్నారు. శనివారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి చేతి రాతతో పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. కాగా ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కుమ్మరి దీక్షిత కు రూ.2 వేలు నగదు జ్ఞాపిక అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి కేజీబీవీ కి చెందిన మేఘనకు ఒక వెయ్యి రూపాయల నగదు జ్ఞాపకను అందజేశారు. మూడవ స్థానంలో కుమ్మరిపల్లి కేజీబీవీకి చెందిన మేఘన, గొల్లపల్లి మండలం మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సంజన లకు రూ 500 నగదు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సి ఆర్ పి పురుషోత్తం, సతీష్ ,రాజేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# శ్రీ చైతన్య లో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**వెల్గటూర్ మార్చి7 (మన నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఒక ముఖ్యమైన వేడుక. లింగ సమానత్వం మహిళల హక్కులు, సామాజిక ,ఆర్థిక, రాజకీయ విజయాలను గుర్తించడం, మహిళలపై హింసను నిరసిస్తూ ఈ రోజున జరుపుకుంటారు అని తెలిపారు.ఇది 20వ శతాబ్దపు కార్మిక ఉద్యమాల నుండి ముఖ్యంగా 1908 లో మహిళల హక్కుల కోసం జరిగిన పోరాటం నుండి ఉద్భవించింది అని తెలిపారు. మొదట1908 వ సంవత్సరంలో న్యూయార్క్ లో మహిళల పనిగంటలు వేతనాలు ఓటు హక్కు కోసం జరిగిన సమ్మె దీనికి పునాది, తర్వాత 1917లో రష్యా లో మహిళలు వారి ప్రాంత నిరసనల కారణంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా స్థిరపడింది. అధికారికంగా 1975లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించి వేడుకలను ప్రారంభించింది అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ



మహిళా లేనిదే ఏది సాధ్యం కాదని తెలిపారు, గృహిణి స్థానం నుంచి రాష్ట్రపతి స్థానం వరకు అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమత, వనజ, ఆండాళ్, రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి, నవ్య, అనూష, సాహితీ, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస, అనిత, కీర్తి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

## - మహిళలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన.... గ్రామ సర్పంచ్ బొమ్మకంటి కల్పన కిరణ్

**మాడుగులపల్లి మార్చి 07 మన నేషనలిస్ట్ వాయిస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో గ్రామపంచాయతీ ఆఫీస్ నందు సర్పంచ్ బొమ్మకంటి కల్పన కిరణ్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాధా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళా సాధికారిత సాధనలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో నిజమైన శ్రేయోభిలాషి తల్లి ఎనని, అమ్మతో అన్ని విషయాలు పంచుకుంటే తప్పిదాలు తగ్గుతాయని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెరమళ్ళ రజిత వార్డ్ మెంబర్లు వెలిజాల రమేష్ గణపతి కవిత, సావిత్ర, అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ, స్కూల్ టీచర్ షబానా, చంద్రకళ, హెల్త్ స్టాప్ ఉమా, శిల్ప, ఆశవర్కర్ మణెమ్మ, లు కలిసి గ్రామస్థాయి సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది.






# సింగరేణి కార్మికులే వికే కోల్మైన్లో బొగ్గు వెలికితీయాలి

## - సి అండ్ ఎండికి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 07.**



కొత్తగూడెం వికే కోల్ మైన్లో సింగరేణి కార్మికుల తోనే బొగ్గును తీయించాలని, కోల్ క్రషర్, రవాణా పనుల్లో సింగరేణి కార్మికులనే నియమించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియ్(ఏఐటియూసి) బ్రాంచ్ కార్యదర్శి వి మల్లిఖార్జురావు, కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ డిమాండ్ చేసారు. ఈమేరకు బొగ్గు రవాణానుప్రారంభించేందుకు వచ్చిన సి అండ్ ఎండి బుద్ధ ప్రకాష్ జ్యోతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతం ఖని మూసేసిన తర్వాత జేవిఆర్ ఓసి సత్తువల్లికి పంపిన కార్మికులను వెంటనే వీకే కోల్ మైన్లోకి తిరిగి తీసుకోవాలని అన్నారు. వీకై కోల్మైన్లో సరైన సిబ్బంది లేకపోవడం వల్ల, పరికరాలు సరిపడా లేనందున నమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. వీకే కోల్మైన్ ప్రైవేటీకరణ జరిగితే సింగరేణి కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గి కొత్తగూడెం ఏరియాలో ప్రజా, వ్యాపార వర్గాల మనుగడకు తీవ్ర ముప్పు వాటిల్లేప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, ఉపాధ్యక్షులు రాములు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ హుమాయిన్, పిట్ కార్యదర్శులు ఎంఆర్కే ప్రసాద్, మధుకృష్ణ, కమల్, సాజన్యతో పాటు హీరాలాల్, మెంగన్ రవి, బండారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ పాఠశాలలో అడ్మిషన్ల దందా నివారించాలి

**- అకాడమిక్ ఇయర్ పూర్తి కాకుండానే సెంటెన్స్ హైస్కూల్ వ్యాపారం**

**ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్**

**ఇబ్రహీంపట్నం 07 మర్చి మన నేషనలిస్ట్ వాయిస్**



రంగారెడ్డి జిల్లా, అకాడమిక్ పూర్తి కాకుండానే ఉపాధ్యాయులకు టార్గెట్స్ కేటాయించి ఇంటి-ఇంటి అడ్మిషన్ క్యాంపియన్ నిర్వహిస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలనీ ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్ చేశారు. టీచర్స్ ని సెల్స్ ఎంప్లాయిస్ గా మార్చిన స్కూల్స్ లో ఎక్కువ అడ్మిషన్స్ ఎవరు తీసుకువస్తే వారే స్కూల్ హెడ్ మాస్టర్గా నియమిస్తామని హామీలు ఇస్తున్నారని అన్నారు. అడ్మిషన్స్ కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్న కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు సినిమా టికెట్స్ మాదిరిగా ముందస్తుగా అడ్మిషన్స్ తీసుకుంటున్నాయని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే స్పెషల్ ఆఫర్ పేరుతో బ్యానర్లు, కరపత్రాలు హడావిడి చేస్తున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. స్కూల్ గుర్తింపు రద్దు చేయాలన్నారు. అలాగే కమిషన్ బ్రోకర్లతో అడ్మిషన్ చేయిస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఏర్పుల తరంగ్ కోరారు.

# కొత్తగూడెంలో వెల్లివిరిసిన మత సామరస్యం

**జామా మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు**

**పవిత్ర రంజాన్ మాసం సోదరభావానికి ప్రతీక ఎమ్మెల్యే కూనంనేని**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 07.**

కొత్తగూడెం పవిత్ర రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందు కార్యక్రమాలు సోదరభావానికి, మత సామరస్యానికి నిలుస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని జామా మసీదులో శనివారం జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిభింబిస్తున్నాయని, రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండడమే మన దేశ గొప్పతనమని, ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గంలో మత సామరస్యాన్ని కాపాడడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రముఖులు, మత పెద్దలు మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు ఈ విందులో పాల్గొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, 3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, మైనార్టీ సంఘాల నాయకులు, పట్టణ నాయకులు నయీమ్ ఖురేషి, అబీద్ హుస్సేన్, అస్మత్, తాజుద్దీన్, యాకుబ్ సహాబ్, షిరాజ్, యూసుఫ్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, దర్గయ్య, పి సత్యనారాయణ చారి, మన్నాన్, ఫహీమ్, అజీజ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న మృతి హమాలీ యూనియన్ కీ తీరని లోటు

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 7.**

బయ్యారం మండల సిఐటియు హమాలీ కామ్రేడ్ రామగిరి వెంకన్న అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు.వెంకన్న కుటుంబ సభ్యులకు సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న,కో కన్వీనర్ అంగిరేకుల నాగేశ్వరరావు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మృతదేహం పై ఎర్రజెండా కప్పి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.వెంకన్న మరణం సిఐటియు సంఘానికి వారి కుటుంబానికి తీరని లోటని సిఐటియు మండల కన్వీనర్ వల్లల వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ కామ్రేడ్స్ వెన్ను మోహన్,రాయబారం అప్పయ్య, వేముల సోమిరెడ్డి,నాగయ్య,రాము,





# 202526 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**మన నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ మార్చి 7**

202526 రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయాదిత్య భవన్ లో రబీ ధాన్యం సేకరణ సన్నాహక ,శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.జిల్లాలో రబీలో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ఉందని , రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అన్నారు. అవసరమైన చోట కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచే అవకాశం కల్పించామని ,ధాన్యం కొనుగోళ్లు చేసిన 24 గంటల్లో పేమెంట్ చేయాలని, కేంద్రాల్లో గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తూకం పరికరాల వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు. గన్ని బ్యాగుల కొరత, రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ,మిల్లులకు ధాన్యం తరలించిన వెంటనే దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, రైతుల చెల్లింపులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వెంటనే చేయాలని ఆదేశించారు.రైతులతో మాట్లాడేటప్పుడు అధికారులు సహనంగా, గౌరవంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వేసవికాలం నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు,టెంట్లు,కుండల్లో చల్లటి మంచినీరు,నీడ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని సూచించారు. ధాన్యం వర్షం లేదా ఎండకు దెబ్బతినకుండా టార్పాలిన్లు ఉపయోగించి భద్రపరచాలని చెప్పారు.ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వివరాలను ట్రక్ షీట్‌లో నమోదు చేసి రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫల అధికారి వెంకటేష్ ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి,డి సి ఓ పత్యా నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్,పౌర సరఫరాల డి ఎం రామ్ పత్ నాయక్,ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య ,మెట్రాలజి అధికారి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.






# నేడురోటిగూడ జి పీ లో పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

**జన్నారం 7 మార్చిమన నేషనలిస్ట్ వాయిస్**

ఈనెల 8 ఆదివారం ఉదయం 8:30 గంటలకు జన్నారం మండల పరిధిలోగల రోటిగూడ గ్రామ పంచాయితీ ఆవరణలో గ్రామ సర్పంచ్ జిల్లపల్లి గోపాల్, ఉప సర్పంచ్ గాజుల సత్తయ్య,వార్డు సభ్యుల చొరవతో, భవాని పిల్లల హాస్పిటల్ డాక్టర్ శ్రీ ఎస్. కశ్యప్ శ్రీవాత్సవ్ ఎం డి చే చిన్నపిల్లలకు ఉచిత వైద్యం పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి వస్తున్న భవాని పిల్లల హాస్పిటల్,జన్నారం సంస్థ కు,సిబ్బందికి సాదరంగా స్వాగతం తెలియజేస్తున్నామని రోటిగూ డా నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం తెలిపారు.1 నుంచి 18 సంవత్సరాల వయసు గల పిల్లలకు జ్వరము, జలుబు,దగ్గు మొదలగు జబ్బులకు చికిత్స అందించడం జరుగుతదన్నారు. అలాగే సి బి సి రాపిడ్ టెస్ట్ కూడా నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని గీతనగర్, రోటిగూడ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోటిగూడ గ్రామ పంచాయితీ ప్రజ లు పిచ్చుకోవాలని మారు కోరారు.




# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కల్పనా సునీల్ నాయక్

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 7.**

బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీకీ చెందిన రామగిరి వెంకన్న అనారోగ్య కారణంతో శుక్రవారం రాత్రి మృతిచెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల నాయకులు అజ్మీర కల్పనా సునీల్ నాయక్ రామగిరి వెంకన్న మృతదేహన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందించారు.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నీలారపు సంపత్ యాదవ్,కశనబోయిన సతీష్,కీర్తి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా

**అంగనవాడి సెంటర్ ను తనిఖీ చేసిన సర్వంచ్ తాటి అనిత**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 07.**

లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడి సెంటర్ ను సందర్శించి రికార్డ్స్ ను తనిఖీ చేయడం జరిగింది మరియు బడి పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అందజేయు పౌష్టికాహారం సక్రమంగా అందరికీ క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్లను ఆదేశించిన లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి అనిత



# కొత్తపేట గ్రామాభివృద్ధికై గ్రామ సభ

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 7.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీలో గ్రామ కార్యదర్శి అలీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ నాయక్ అధ్యక్షతన గ్రామ సభ శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారంపై గ్రామ ప్రజలతో విస్తృతంగా చర్చించారు.గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని సభలో నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని,ఒకొక్క సమస్యను విడతల వారీగా పరిష్కరిస్తామని,గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావు వీరభద్రరావు,డాక్టర్ ఉస్మాన్,ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.




# మహిళా దినోత్సవాన కొత్తపేటలో మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం..!

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 7.**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో మహిళా వార్డు సభ్యులను,సూపర్ వైజర్లను,ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు,హెల్పర్స్ ను పంచాయతీ మహిళా సిబ్బంది నీ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను కల్పించిందన్నారు.మహిళలు పురుషులతో పోటీపడి అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయం అని తెలిపారు.

# మణుగూరులో ఒకేరోజు ముగ్గురు ప్రముఖ వ్యాపారస్తుల మరణంపట్టణంలో తీవ్ర విషాదం

**(మన నేషనలిస్ట్ వాయిస్) మార్చి 07, పినపాక ప్రతినిధి.**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి చెందిన ముగ్గురు ప్రముఖ వ్యాపారస్తులు ఈరోజు అనారోగ్య కారణాలతో మరణించడం పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. పట్టణ అభివృద్ధికి, వ్యాపార రంగానికి తమదైన సేవలు అందించిన ఈ ముగ్గురు వ్యక్తుల మరణం మణుగూరు ప్రజలకు తీరని లోటుగా మారింది. మణుగూరులో ప్రముఖ మద్యం వ్యాపారిగా గుర్తింపు పొందిన డిఎన్‌సి వెంకన్న (ఐచీజ ఎవఅఝఉఅఋ) అనారోగ్యంతో ఈరోజు కన్నుమూశారు. ఇటీవలే ఆయన కుమారుడి వివాహం రెండు రోజుల క్రితమే ఘనంగా నిర్వహించబడగా, ఈ అకస్మాత్తు మరణం కుటుంబ సభ్యులు, స్నేహితులను తీవ్ర విషాదంలో ముంచేసింది.–అలాగే మణుగూరులో గిన్నెల వ్యాపారంతో అందరికీ సుపరిచితులైన బేతంచెర్ల కోటయ్య కూడా కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమారులు బేతంచెర్ల వెంకటేశ్వర్లు మరియు బేతంచెర్ల శ్రీనివాస్ ఉన్నారు. వ్యాపార రంగంలో నిజాయితీతో, సరళ స్వభావంతో కోటయ్య గారు ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించారు.ఇంకా మణుగూరులో జెమినీ జ్యూవెలరీ బంగారు షాపు ఎదురుగా మొదటిసారిగా దంచాయ్ (టీ) ను ప్రజలకు పరిచయం చేసిన వ్యక్తిగా పేరుగాంచిన కొండ్రు సీతారామయ్య కూడా మరణించడం మరో విషాదంగా మారింది. మణుగూరు ప్రజలకు ప్రత్యేకమైన దంచాయ్ రుచిని పరిచయం చేసి మంచి గుర్తింపు పొందారు. ఆయనకు ముగ్గురు కుమారులు అశోక్, గౌతమ్, కిరణ్ ఉన్నారు.మణుగూరులో వ్యాపార రంగంలో తమదైన ముద్ర వేసిన ఈ ముగ్గురు వ్యక్తుల మరణం పట్టణ ప్రజలను, వ్యాపార వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. వారి సేవలను, స్నేహపూర్వక స్వభావాన్ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పలువురు పేర్కొన్నారు.మణుగూరు ప్రజలు, వ్యాపారస్తులు ఈ ముగ్గురు ప్రముఖుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**(మన నేషనలిస్ట్ వాయిస్) మార్చి 07, పినపాక ప్రతినిధి.**

చింతిరాల కాలని గ్రామంలో ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో అశ్వాపురం చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో చింతిర్యాల గూడెం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అంగన్వాడి కేంద్రం నందు మరియు పిఎస్ పాఠశాల యందు పంచాయతీ సిబ్బందితో క్లీనింగ్ చేశారు. అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు, చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు పాలు, గుడ్లు ,పోషక ఆహారం ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి వీధిని శుభ్రంగా ఉంచుకోవాలని స్కూల్స్ అంగన్వాడీలు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు మన ఇంటితో సమానంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలనితెలియజేశారు. గ్రామపంచాయతీలో ఏ సమస్య ఉన్న ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సవలం నారాయణ, బానోత్ స్వప్న ,కార్యదర్శి శాంతి, అంగన్వాడీ కార్యకర్త తెల్లం మంగతాయి, ప్రధానోపాధ్యాయురాలు శాంతి కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేంద్రమంత్రి వర్యులు పెమ్మసాని జన్మదిన వేడుకలు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 07**

శనివారం తెలుగుదేశం నాయకులు కేంద్ర మంత్రి వర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో పెమ్మసాని హరీష్‌ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశ వ్యాపితంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ పేదప్రజలకు సహాయసహకారాలు చేస్తున్నారని వారి సేవలు దేశానికి అవసరమని పలువురు తెలుగుదేశం నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్రనాయకులు మల్లెంపాటి అప్పారావు, జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, నాగార్జున శ్రీనివాస్, గడిపూడి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, రాయలకోటేశ్వరరావు, బోడేపూడి రవి, కామినేని శ్రీనివాస్ రావు కర్ణాటి అశ్వనీకుమార్, పాలడుగు క్రిష్ణప్రసాద్, మల్లెంపాటి లహరిన్, బోయిన వెంకన్న, రామినేని అశోక్, మంచినీళ్ల శేషు, సామల ఉపేందర్, మున్నంగి నాగేశ్వరరావు, వల్లూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన ప్రగతి పదం లో మొండి కుంట గ్రామపంచాయతీ

**మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 07, పినపాక ప్రతినిధి.**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక
99 DAYS ACTION PLAN

ప్రజా పాలన ప్రగతి పథంలో భాగంగా ఈరోజు మొండి కుంట గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ కార్యాలయాలైన గ్రామపంచాయతీ కార్యాలయం ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది .కార్యాలయాల ఆవరణలో వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయడం జరిగింది. గ్రామంలోని అంతర్గత రహదారుల వెంబడి పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. సర్పంచ్, మర్రి సంధ్య దగ్గర ఉండి ఈ కార్యక్రమాల్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు.ఈ 99 రోజుల కార్యక్రమంలో ప్రతిరోజు వేరువేరు కార్యక్రమాలు ఉంటాయని ఔత్సాహికులైన గ్రామ యువత స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు ఈ ప్రజా పాలన ప్రగతి పదం కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని గ్రామపంచాయతీ అభివృద్ధి లో పాలుపంచుకోవాలని సర్పంచ్ కోరారు.







# పువ్వాడ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించిన మండల డెవలప్మెంట్ అధికారి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 07**

రఘునాథపాలెం: మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లో సర్పంచ్ షేక్ సిద్దిక్ గ్రీవెన్స్ వినతి మేరకు జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండల డెవలప్మెంట్ అధికారి (ఎంపీడీఓ) మరియు మండల విద్యాశాఖ అధికారి పువ్వాడ నగర్ గ్రామం లో ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణం కొరకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సిద్దిక్, కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ ఆదురి రాణి, తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లింలు ఎంతో నిష్టతో నెలంతా ఉపవాస దీక్షలు చేస్తారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 07**

నిజాంపేట్ యూత్ నాయకులు అజీమ్(చోటు), నిజాంపేట్ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిజంపేట సెంటర్ నందు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి పువ్వాడా ఉపవాస ప్రార్థన చేశారు. అనంతరం ఉపవాసం ఉన్న వారికీ ఖర్జురా తినిపించారు. భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని సూచించారు.ఖమ్మం లో హిందూ, ముస్లిం కలిసి పండుగలు జరుపుకుంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు.సమాజంలో అందరూ కలిసిమెలిసి జీవించినప్పుడే మత సామరస్యం వెల్లివిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ 34వ వార్షికోత్సవ వేడుకలు.

## పాఠశాల అభివృద్ధి కోసం లక్ష రూపాయలు విరాళం అందజేసిన తీగల శివకుమార్ ముదిరాజ్.

**శంషాబాద్. మార్చి 7. మన నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ 34వ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు . శంషాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉత్తమ విలువలు పెద్దలపట్ల గౌరవం దేశ సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నదని పేర్కొన్నారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యాభ్యాసం చేసిన వేలాదిమంది మంచి మార్గంలో పయనిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదిగారని అన్నారు. ఈ సందర్భంగ పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందజేసిన ప్రముఖ వ్యాపారవేత్త తీగల శివకుమార్ ముదిరాజు తనయుడు తీగల రమణ ముదిరాజును సన్మానించారు. పాఠశాల కమిటీ తరఫున సన్మానించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు తర్లపల్లి మురళీధర్ గుప్తా. సమితి ప్రెసిడెంట్ హనుమంతరావు. వ్యాపార దిగ్గజం బొల్లినేని సీనయ్య. సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి. సినీ నటుడు ఇంద్రసేన . సరస్వతి శిశు మందిర్ కార్యదర్శి ఆవుల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# సొమ్మొకరిది సోకొకరిది అన్నట్టు వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**(మన నేషనలిస్ట్ వాయిస్) మార్చి 07, పినపాక ప్రతినిధి.**


అశ్వాపురం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల దీ=హా పార్టీ కార్యాలయం నందు మండల దీ=హా పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ పత్రిక విలేకర్లతో మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం జనాభా ప్రాతిపతకం ప్రకారం 2 విడతాల్లో విడుదల చేసిన డబ్బును పాత (మాజీ) సర్పంచ్ లకు వెళ్ళావాల్సిన డబ్బును కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కి & రాష్ట్ర ప్రభుత్వం,పంచాయతీరాజ్ మంత్రి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్లకు,మండల అధికారులకి,ప్రజా పాలన అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 3 సం"రా పరిపాలన నడుస్తున్న గాని పంచాయతీలకు రావాల్సిన నిధులు గాని కార్మికులకు ఇవ్వవలసిన జీతాలు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులను సమకూర్చాలని ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం...ఇంత వరకు ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా గ్రామ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు కడుతున్న పన్నులు తో మరియు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం కాలం గడుపుతుందని అన్నారు...అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల కొరకు విడుదల చేసిన బడ్జెట్ కి ఆ గ్రామ సర్పంచ్ & ఉప సర్పంచ్ & పాలకవర్గానికే పూర్తి అధికారం ఉంటుంది అయినా కూడా అధికారులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తున్నారని అన్నారు...పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వారికి ఇవ్వాల్సిన జీతాలు నెలలు నెలలు ఇవ్వకుండా ఉన్న పరిస్థితుల్లో సర్పంచులు మరియు కార్యదర్శులు గ్రామపంచాయతీ కార్మికులు చేయవలసిన పనులను చేపడుతున్నారు అని అన్నారు...అంతే కాకుండా పంచాయితీ కార్మికులకు ఇవ్వవాల్సిన జీతభాత్యాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల నుంచి లేదా జనరల్ ఖాతా నుంచి ఇవ్వాల్సి ఉంది...ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రావాల్సిన న రాష్ట్ర నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము...లేని పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష బాధ్యతతో సంబంధిత అధికార కార్యాలయాలను ముట్టడిస్తామని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమం లో మండల దీ=హా పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సూదిరెడ్డి గోపిరెడ్డి,నియోజకవర్గ హజ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,చంచు రామ్మూర్తి,మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ,కల్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు,గుంపేనా శ్రీను,శివారపు డాక్టర్ బాబు,కట్రాజు కొండల్,తాటి వెంకటేశ్వర్లు,కొండా బాబురావు కలవా శాంసన్,మేకల భాస్కర్,తదితర నాయకులు పాల్గొన్నారు...



## శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు మెంబర్లకు సర్టిఫికెట్లు అందజేసిన ఎంపీడీవో మున్ని.

**శంషాబాద్ మార్చ్ 7. మన నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ సభ్యుల శిక్షణ శిబిరం అనంతరం శనివారం వారికి శంషాబాద్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మున్ని సర్టిఫికెట్లను అందజేశారు . వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ నూతన సభ్యులకు ఐదు రోజులపాటు శంషాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు . శిక్షణ పూర్తి చేసుకున్న వీరికి శనివారం ఎంపీడీవో మున్ని సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. పంచాయతీ సభ్యులుగా ఎన్నికైన వారు నిర్వహించాల్సిన విధులను వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రజల మనలను పొంది అంచలంచలుగా రాజకీయంగా ఎదగాలని ఆమె వారికి సూచించారు. పంచాయతీ నుండి రాజకీయం మొదలుపెట్టిన అనేకమంది క్రమశిక్షణతో పట్టుదలతో అవినీతి రహితంగా వ్యవహరించి ఉన్నత పదవులను అందుకున్నారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని రాజకీయ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మున్ని సూచించారు



## ప్రముఖ వ్యాపారవేత్త బొడ్లపాటి వెంకన్న (డి. యన్. సి)మృతి మణుగూరు

**(మన నేషనలిస్ట్ వాయిస్) మార్చి 07, పినపాక ప్రతినిధి.**

వెంకన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించిన దీ=హా పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు. ఈ రోజు మణుగూరు పట్టణం నందు ప్రముఖ వ్యాపారవేత్త డి.ఎన్.సి వెంకన్న (సిండికేట్) గారు అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి పూలమాలవేసి నివాళు లర్పించినటువంటి దీ=హా జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు, మరియు దీ=హా పార్టీ నాయకులు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 07**

ఖమ్మం పట్టణంలోని స్థానిక విద్యా సంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళా సాధికారత, మరియూ వారి విజయాలను తలచుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రస్తుతమున్న సమాజం లో మహిళలు అబలలు కాదు సబలలు అని తెలియజేశారు, స్త్రీ లేకపోతే మానవ మనుగడే లేదని,ఆడపిల్లలని ఎదగనివ్వాలని,వారు ఉన్నత ఉద్యోగాలు చేయాలని, డిఫెన్స్ లాంటి రక్షణ రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మన దేశానికి ఎంతో సేవలందించిన మదర్ థెరిసా సావిత్రిబాయి పూలే ,ఝాన్సీ లక్ష్మీబాయి.అలాగే అంతర్జాతీయ స్థాయిలో మన ఖ్యాతిని ఇనుమడింపజేసిన క్రీడాకారులైన పీవీ సింధు మేరీ కోమ్ ల యొక్క విజయాలను స్మరించుకున్నారు అదేవిధంగా ఇక్కడున్న బాలికలంతా కూడా వారి వారికి నచ్చిన రంగాలలో అత్యుత్తమంగా రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సెంట్రల్ టీం అర్చన ఠాకూర్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న మహిళా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అలాగే బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.









# 2028 జూన్ నాటికి ఎస్ఎల్ బిసీ ద్వారా సాగునీటి అందిస్తాము

ఏప్రిల్ నుండి మరో విడత ఇందిర ఇండ్లు.

ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని సోమవారం లోపు క్లియర్ చేస్తుంది.

డిండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగునీరు.

ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశంలో పాల్గొన్న.

జిల్లా ఇన్చార్జి మంత్రి: అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి: కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**మన నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ మార్చి 07**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక పై నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు,గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు.అలాగే అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుమీద ముఖ్యమైన 10 అంశాల వారిగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని,పరిసరాల పరిశుభ్రత,పెండింగ్ ఫైల్ పరిష్కారంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పెండింగ్ ఫైల్లను సైతం పరిష్కరించాలన్నారు. రైతులకు సంబంధించిన అంశాలు,సంక్షేమ కార్యక్రమాలు,మహిళలు, చిన్నపిల్లల భద్రత,రోడ్డు ప్రమాదాలు తదిత అంశాలపై ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతినిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలలో అనేక మంది చనిపోతున్నారని,అలా జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని సోమవారం లోపు రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేయనుందని మంత్రి వెల్లడించారు.ఏప్రిల్ నుండి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో భాగంగా సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలని, ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఐటిపాముల గ్రామంలో 50 మంది స్వయం సహాయక మహిళా సంఘ లబ్ధిదారులకు 50 లక్షల రూపాయలను ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు . 2028 జూన్ నాటికి ఎస్ఎల్ బిసీ ద్వారా సాగునీటి అందిస్తామని,డిండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగునీరు అందించే ప్రధాన కాలువల ఎత్తు 436 స్థాయి ఉండేలా చర్యలు తీసుకుంటామని, మూసిని ప్రక్షాళన చేసి తీరుతామని, జిల్లా కలెక్టర్లు నెలలో 15 రోజులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, నిరంతరం తనిఖీలు,పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాలని, రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు,ఇతర కార్యక్రమాలను సవ్యంగా అమలు చేసేలా చూడాలని, పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని చెప్పారు.ఇప్పటివరకు గ్రామాలు,మున్సిపాలిటీలలో ప్రజాప్రతినిధులు లేని కారణంగా అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని,మహిళలు, పిల్లలు,బాలికల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. తమ ప్రభుత్వం ప్రజల కోసం అంకితమై పనిచేస్తుందని, ఎల్లప్పుడూ తాము ప్రజలకు అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా గ్రామసభల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని,తాము ప్రజలకు అండగా నిలుస్తామని మంత్రి వెల్లడించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్ సి,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలాన్ని ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని,అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పథకాలను పేద ప్రజలకు అందేలా చూడాలని,ప్రభుత్వ ఆదేశాలను ఎవరు ఉల్లంఘించవద్దని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక అమలుపట్ల నిర్లక్ష్యం వహించవద్దని,ప్రభుత్వం పేద ప్రజల కోసం రేషన్ కార్డులు, సన్న బియ్యం,ఉచిత విద్యుత్తు, రైతుబంధు,రైతు బీమా,రైతు భరోసా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఇవన్నీ కూడా ప్రజల వద్దకు నేరుగా వెళ్లేలా కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని తెలిపారు.ఆయా షెడ్యూల్ తేదీలవారీగా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,అధికారులు అందరూ బాధ్యతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వాట్సాప్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని,అలాగే జిల్లా కలెక్టర్లు సైతం కార్యక్రమాన్ని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని,ఏ రోజు చేసిన కార్యక్రమాలు ఆ రోజు




నివేదిక రూపంలో రూపొందించాలని చెప్పారు.

**రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా మొదటి అంశమైన పరిశుభ్రత లో భాగంగా గ్రామపంచాయతీలకు గతంలో ఇచ్చిన ట్రాక్టర్లన్నీ సద్వినియోగం అయ్యేలా వినియోగంలోకి తీసుకురావాలని,రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా జిల్లా కలెక్టర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,పాఠశాలల్లో విద్యార్థులు,టీచర్ల సంఖ్య క్రమబద్ధీకరించాలని రైతులకు యూరియా సమస్య లేకుండా సక్రమంగా యూరియా అందేలా చూడాలని, సోలార్ విద్యుత్ పై ప్రజలు, రైతులను చైతన్యం చేయాలని, వేసవిలో విద్యుత్ కొరత రాకుండా సోలార్ విద్యుత్ ఉపయోగపడుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో సరైన ఫలితాలను రావడంతో పాటు ,ప్రజల నుండి మంచి ఆదరణ వస్తుందని తెలిపారు.

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ**

ప్రజాప్రతినిధులు ,అధికారుల సమన్వయంతోనే ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతమవుతుందని, ప్రతి గ్రామంలో ప్రభుత్వం అమలు చేయనున్న పది అంశాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లేలా చూడాలని, ప్రభుత్వ పథకాలన్నీ పేదలకు అందేలా చూడాలని ,గ్రామాలలో లో వోల్టేజ్ సమస్య,తాగునీటి సమస్య రాకుండా చూడాలని, ఇందిరమ్మ ఇళ్లలో ఎల్ వన్, ఎల్ టు, సమస్యలను పరిష్కరించాలని,మిషన్ భగీరథ కింద అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని తాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు నెల్లికంట సత్యం, శంకర్ నాయక్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నల్గొండ మేయర్ చైతన్య బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.సమావేశం మొదట నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి, జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఆదేశించడం జరిగిందని,ఇందులో భాగంగా 5 స్థాయిలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,గ్రామ, మండల, నియోజకవర్గ,జిల్లా, రాష్ట్రస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా 10 ప్రధాన అంశాలపై కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, నల్గొండ ఎస్పి శరత్చంద్ర పవార్ లు మాట్లాడారు.ఈ సమావేశానికి నల్గొండ,యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలో అదనపు కలెక్టర్లు, ఉమ్మడి నల్గొండ జిల్లాల అధికారులు, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరైన వారందరి చేత ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రతిజ్ఞ చేయించారు.

## నీతి నిజాయితీకి,అభివృద్ధికి మారుపేరు తుమ్మల

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 07**

శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవాకులు చెవాకులు మానుకోవాలని హితవు పలికారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పువ్వాడ అజయ్ కుమార్ భూదాన్ పేదలను కల్లబొల్లి కబుర్లతో మభ్యపెడుతున్నారని ఈ భూములపై గత ప్రభుత్వ హయాంలో కోర్ట్ లో వేశారని అట్టి తీర్పు ఈనాటికి వెలువడిందని, మాజి మంత్రి పువ్వాడ పది సంవత్సరాలు కళ్ళు మూకొన్నావా,భూదాన్ పేదల దగ్గర గడ్డలలగా మారి వారిని మభ్యపెట్టి వారి దగ్గర డబ్బులు పోగుచేసుకొన్నారని,ఇకనైనా అనవసర ఆరోపణలు మాని అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు దశాబ్దాల చరిత్ర గల నీతి నిజాయితీకి జిల్లా అభివృద్ధికి ఏ విధంగా పాటుపడ్డారో జిల్లా ప్రజలందరికీ తెలుసని, తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజక వర్గంలో గెలిచినప్పటి నుండి నియోజకవర్గం దినదినాభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు.అటువంటి వారిపై నిందలు వేయటం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల గోపాల్, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని సి నా రే కళా మందిరం లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి

**మన నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి మార్చి 7**

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహిళా కౌన్సిలర్లు, పురపాలక సంఘం మహిళా ఉద్యోగులు, మరియు మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళల సాధికారత, సమాన హక్కులు, మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని వక్తలు పేర్కొన్నారు. కుటుంబం, సమాజం మరియు దేశ అభివృద్ధిలో మహిళలు ముఖ్యమైన శక్తిగా నిలుస్తారని తెలిపారు. మహిళలు విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో ముందుకు సాగి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు మేమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. మహిళా ఉద్యోగులు మరియు మహిళా నాయకులు తమ అనుభవాలను పంచుకుంటూ ఇతర మహిళలకు ప్రేరణగా నిలిచారు.మహిళల భద్రత, స్వావలంబన, మరియు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి కూడా ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. మహిళలు సమాజంలో గౌరవంతో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు మరియు మెప్మా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత శ్రామిక మహిళల ఉపాధిని దెబ్బతీసే మోడీ ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టాలి

## ఆర్.సీత,ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)జిల్లా అధ్యక్షురాలు

**మన నేషనలిస్ట్ వాయిస్ ఆలేరు మండలం మార్చి 07**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం గ్రామీణ పేదలను ఉపాధికి దూరంచేసే బీ జే పీ మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చిన వీ.బీ.జీ.రామ్ జీ పథకాన్ని,మోడీ ప్రభుత్వ కుట్రలను త్రిప్పి కొట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత గ్రామీణ శ్రామిక మహిళలకు పిలుపు నిచ్చారు.శనివారం ఆలేరు ఆర్య వైశ్య భవనంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంను ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే వి.బి.జీ.రామ్ జీ పథకానికి వ్యతిరేకిస్తూ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు.సదస్సుకు పీ ఓ డబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి మాధవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్.సీత మాట్లాడుతూ,కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని ఆర్ఎస్ఎస్ – బిజెపి నాయకత్వాన ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై తన పాసిస్టు దాడిని తీవ్రతరం చేయడమే కాకుండా కనీసం శ్రమ మీద ఆధారపడి జీవించలేని పరిస్థితికి ప్రజలను నెట్టివేస్తుందని,అందులో భాగమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు పూనుకున్నదని ఆ నేపథ్యంలోనే ముందుకు వచ్చిన విబి జీరాంజీ పథకమని,ఈ పథకం అమలు మూలంగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గ్రామీణ పేదలు,శ్రామిక మహిళలు ఉపాధిని కోల్పోతారని ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, మహిళలు ముందుకు రావాలని కోరారు.నేడు మహిళల రక్షణ కోసమని చెప్పబడుతున్న నిర్భయ,అభయ,దిశ తదితర ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై,పసిపిల్లలపై, వృద్దులపై,ఉద్యోగులపై, చివరికి ప్రాణాపాయం నుంచి కాపాడే మహిళా డాక్టర్ల పై గ్యాంగ్ రేఫ్ లు,మర్డర్ లు జరుగుతుంటే పాలకులకు ఎంత మాత్రం సిగ్గనిపించడంలేదని విమర్శించారు.కులం పేరుతో దళితులను హత్యలు చేస్తున్నారని,బడిలో,గుడిలో దళితులకు స్థానం లేదని పసిపిల్లలను నెలకేసి కొట్టి చంపడం



అనాగరిక కాలంలో కూడా జరిగి ఉండదని,అగ్రవర్ణాలు పరువు హత్యలకు పాల్పడుతుంటే నివారణ చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మత మూఢత్వం మనిషిలో ప్రవేశిస్తే మానవత్వమనేదే ఉండదని,మనిషి అన్నీ మరిచిపోయి అనాగరికుడుగా మారుతాడని,మానవత్వమే లేకుంటే మనిషి మనుగడ కష్టమని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటాలోకి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ,నాయకురాలు కొంగరి ప్రమీల,గడ్డం పద్మ,కొంగరి యాదమ్మ,దార సుగుణ,ఇక్కిరి మాధవి, కొమ్మిడి లత,బోయిని లక్ష్మి , డొంకెన లచ్చి నర్సమ్మ,కటకం లక్ష్మి,బోగా జ్యోతి,బత్తిని శ్యామల,గడ్డం మంజుల,గుజ్జ పద్మ,కుర్రి లలిత,మచ్చ కవిత,బేతి బాలమణి,వంగ బాలమణి,మంగలంపెల్లి అనిత తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవివేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్ హాజరయ్యారు

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధిమార్చి 7**



రాజన్న సిరిసిల్ల జిల్లా లో కోర్టు భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవం గా జరిగింది ముఖ్య అతితి లుగా హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవివేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్ హాజరయ్యారు. త్వరగా కోర్టు నిర్మాణం పూర్తి చేయాలనీ కాంట్రాక్ట్ కు సూచించారు అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన న్యాయమూర్తులను మంత్రాముగదుల్ని చేసింది. హైకోర్టు న్యాయ మూర్తులను సిరిసిల్ల జిల్లా కోర్టు న్యాయమూర్తులు సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తులను ఘనంగా సన్మానం శాలువా కప్పారు. సిరిసిల్ల బార్ అసోసియేషన్ తరపున హైకోర్టు న్యాయమూర్తులను సన్మానం మెమంటో ఇచ్చారు, అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదులసంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల న్యాయమూర్ధులకు జ్ఞాపిక సన్మానం చేశారు. ఈ సందర్భంగా అందరు న్యాయవాదులకు హైకోర్టు న్యాయమూర్తులు రాజన్న సిరిసిల్ల న్యాయ మూర్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయమూర్తులు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం గా నిర్వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపెల్లి శ్రీనివాస్ కు జిల్లా లోని అన్ని మండలాల నుండి వచ్చి సహకరించిన పోలీసులకు కృతజ్ఞతలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు




జూపెల్లి శ్రీనివాస్ తెలిపారు.

# ఎడపల్లి చిన్న స్వామికి నివాళులు అర్పించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల

**మన నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 07**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన యడపల్లి చిన్నస్వామి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వంగపల్లి గ్రామానికి వెళ్లి చిన్నస్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.చిన్నస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మదర్ డైరీ పాలసంఘ చైర్మన్ కల్లెపెల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవే పై గ్రామస్తుల సూచన మేరకు వంతెన నిర్మించాలి

## డిపిఓ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామంలో నుండి వెళ్తున్న హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై గ్రామస్తులకు అందరికీ అనుకూలంగా ఉండే విధంగా గ్రామస్తుల సూచన మేరకు అండర్ పాస్ నిర్మించాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కు వినతి పత్రం అందజేశారు . గ్రామ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ఉప సర్పంచ్ తాళ్లపల్లి నందు మాజీ ఉపసర్పంచ్ గాదె రాజశేఖర్. గ్రామపంచాయతీ సభ్యులు స్థానిక నాయకులు గుర్రంపల్లి లక్ష్మయ్య. జగదీష్. ఉదయ్ గౌడ్. కపిల్ దేవ్. బొర్ర శేఖర్, శ్రీశైలం యాదవ్ పంచాయతీ సభ్యులు జిల్లా అంబికా శ్రీనివాస్ , కేశంపేట నవీన్ తదితరులతోపాటు గ్రామస్తులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి దూరంగా అండర్పాస్ నిర్మిస్తే రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అందులో వివరించారు. ఈ అండర్ పాస్ బ్రిడ్జి దూరంగా నిర్మించడం వలన ద్వారా దాదాపు పది పదిహేను గ్రామాల ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. గ్రామస్తుల సూచన మేరకు వారి సౌలభ్యం కోసం అందరికీ అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని కోరారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 07**


ఆదివారం ఖమ్మం లోని పెన్షనర్స్ భవన్లో మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ మరియు ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకబత్తిని అనిత ప్రముఖ గైనకాలజిస్ట్ శ్రీమతి ఆర్ శోభా దేవి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ దుర్గా దేవి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీమతి సుగుణ రాజేంద్రన్ రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు తదితరులు హాజరవుతారని సదస్సు అనంతరం సీనియర్ మహిళా పెన్షనర్ను అభినందించనున్నట్లు వారి ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులంతా ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు.ఎం సుబ్బయ్య. టి వేణు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం. ఖమ్మం జిల్లా శాఖ.

# నర్కుడ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**శంషాబాద్. మార్చి 7. మన నేషనలిస్ట్ వాయిస్.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల గౌరవార్థం వారిని ఉత్సాహపరచడం కోసం ఆటలు, పాటలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మహిళలను సత్కరించారు.ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు ముదిరాజ్ , నాకు కూడా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్. ఉప సర్పంచ్ నీరటి మహేష్ ముదిరాజ్ , మాజీ ఎంపీటీసీ తొంట గౌతమి అశోక్. గడ్డం విజయ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య, లింగం సంధ్యా నవీన్, కనకమామిడి విష్ణు ముదిరాజ్ , చౌట రాజు, కుంచ లత కుమార్ గౌడ్ , తొంట జంగమ్మ, పులిమామిడి శాలిని, గూడెపు నీరజ లక్ష్మణ్, పర్వతం వినోద్, బుర్కుట నాగరాజు, కర్రే అఖిల గణేష్, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల నాయకులు మరియు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ప్రజల మనిషి ప్రకాష్ గౌడ్

## అందుకే వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాడు

## ప్రకాష్ గౌడ్ ను పొగడ్తలతో ముంచేత్తిన సీఎం రేవంత్ రెడ్డి

**శంషాబాద్. మార్చి 7. మన నేషనలిస్ట్ వాయిస్.**



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజల మనిషి అని అందరి మండలాలు పొందిన మంచి నాయకుడు అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పొగడ్తలతో ముంచేత్తారు. శుక్రవారం సాయంత్రం శంషాబాద్ మండల పరిధిలోని కొత్వాల్ గూడ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి వరుసగా నాలుగుసార్లు విజయం సాధించి ఆ నియోజకవర్గ తన కోసమే ఏర్పడిందని ప్రకాష్ గౌడ్ నిరూపించారని అన్నారు. ఒక నియోజకవర్గము నుండి వరుసగా నాలుగు సార్లు విజయం సాధించడం మామూలు విషయం కాదని అది ప్రకాష్ గౌడ్ కు మాత్రమే సాధ్యమైందని అన్నారు . కొడంగల్ నుండి రెండుసార్లు విజయం సాధించిన తాను మూడోసారి ఓటమి చదివి చూశానని మళ్ళీ నాలుగోసారి విజయం సాధించాలని తెలిపారు. కానీ ప్రకాష్ గౌడ్ 365 రోజులు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోసమే పని చేస్తూ వారి అభిమానాన్ని చూడమన్నారని అందుకే ఆయన వరుసగా నాలుగోసారి విజయం సాధించారని రేవంత్ రెడ్డి కొనియాడారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ నాయకులు కార్యకర్తలలో ఎంతో ఉత్సాహం నింపింది. రేవంత్ రెడ్డి కామెంట్ తో నాయకులు కార్యకర్తలు ఎంతో సంతోషంగా ఉన్నారు. నిరంతరం కష్టపడే తత్వం ఉన్న ప్రకాష్ గౌడ్ ప్రజల అభిమానాన్ని చూడకున్నారని దానిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించడం మరింత బూస్ట్ నిచ్చిందని తెలిపారు.



# బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 07**

కామేపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన సత్తి లింగమ్మ వృద్ధాప్య అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించడం జరిగింది. శనివారం నాడు జరిగిన వారి దశదిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సత్తి లింగమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కన్నతల్లి లేని లోటు ఆ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చిందని విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి సమయంలోనే ధైర్యం కోల్పోకూడదు అని, వారి కొడుకులకు, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రుకి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు రమాదేవి గుగులోతు రవి, ఉప సర్పంచ్ పరిమిశెట్టి సాంబయ్య, సత్తి సైదులు సత్తి లింగయ్య, సత్తి నరసయ్య సత్తి చిట్టిబాబు, చిన్న బోయిన సత్యం ఉబ్బని రాములు చిన్నబోయిన రామకృష్ణ, గుగులోతు మంగ,





# ప్రభుత్వ సంస్థలు శుభ్రం చేపిస్తున్న సర్పంచ్

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 07**

ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన – ప్రగతిపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఆఫీస్ ప్రభుత్వ పశు వైద్యశాల, మరియు ఎస్సీ హాస్టల్, ప్రైమరీ స్కూల్ అంగన్వాడి స్కూల్ చేపించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పీ. అనురాధ, ఉప సర్పంచ్, వార్డు నెంబర్లు మరియు సంస్థల అధికారులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు






# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న : ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్పూర్ / మన నేషనలిస్ట్ వాయిస్:**

నియోజకవర్గంలోని దేవాలయాల నిర్మాణాలకు, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెంలో గల శ్రీ కాశీ విశ్వనాథ అభయాంజనేయ స్వామి దేవాలయం పదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం లో పాల్గొన్నారు. భవంతుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా,మండల,పట్టణ, గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 07**



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏ ఐ సి సి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏ ఐ సి సి కార్యదర్శులు సచిన్ సావంత్,పెరుమాళ్ విశ్వనాథన్ ల సూచనల మేరకు జిల్లా లోని మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి లతో సంప్రదించి మార్చి 15 వ తేదీ లోపు జిల్లా కమిటీలను,మండల అధ్యక్షులను, మార్చి 25 వ తేదీ లోపు మండల, పట్టణ కమిటీలను, ఏప్రిల్ 30 వ తేదీ లోపు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు,పట్టణ, గ్రామ వార్డ్ అధ్యక్షులు, ప్రతి బూత్ కి బూత్ లెవెల్ ఏజెంట్లను ఇద్దరి చొప్పున ఏర్పాటు చేస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు, అదే విధంగా ఈ కమిటీల ఏర్పాటు తర్వాత శిక్షణా తరగతుల కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

# ఇఫ్తార్ విందులు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి.. మతసామరస్యా నికి ప్రతీకగా నిలుస్తాయి

- పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందుకు హాజరైన మున్సిపల్ కమిషనర్, ఎంఐఎం నేత గులాం అహ్మద్, పలువురు మత పెద్దలు





**కరీంనగర్,మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 07**

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయంది... గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా మారుతాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. శనివారం జిల్లా పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు మత పెద్దలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు, డ్రైఫ్రూట్స్ ఏర్పాటు చేసి రోజాను విరమింపజేశారు. ఈసందర్భంగా ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, హిందూ ముస్లిం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరావీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. సనిషి జీవితంలో సంపాదన, డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు. ఏడాదిలో 11 నెలలు తమ కోసం, ఒక నెల రమాజన్ మాసం మొత్తం అల్లాహ్ కోసం కేటాయించి, చిన్న తప్పు చేయకుండా, చెడుకు దూరంగా ఉండి పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించడం అంటే ఏకేశ్వరుడైన అల్లాహ్ కరుణా కటాక్షములు పొందడమేనన్నారు. అనంతరం ఇస్తార్ విందు ఇచ్చిన పోలీసు కమిషనర్ గౌస్ అలంను పూలమాలలు, శాలువాతో ఇస్లామీయ సంప్రదాయ బద్ధంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మత పెద్ద అలీముద్దీన్ నిజామీ, గఫార్, ముస్లిం కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఘనంగా మహిళ దినోత్సవం

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 7:**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మహిళా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రోల్ ఆఫ్ ఉమెన్ అనే అంశంపై ఉపన్యాస పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ ఆకాశంలో సగభాగంగా ఉన్న మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరారు. మహిళల ప్రాధాన్యతను తెలియజేసేందుకు తమ పాఠశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందించామని తెలిపారు. మహిళలు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.









# పువ్వాడ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించిన మండల డెవలప్మెంట్ అధికారి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 07**

రఘునాథపాలెం: మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లో సర్పంచ్ షేక్ సిద్దిక్ గ్రీవెన్స్ వినతి మేరకు జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండల డెవలప్మెంట్ అధికారి (ఎంపీడీఓ) మరియు మండల విద్యాశాఖ అధికారి పువ్వాడ నగర్ గ్రామం లో ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణం కొరకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సిద్దిక్, కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ ఆదురి రాణి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద షాపూర్ లో 99 రోజుల అభివృద్ధి ప్రణాళిక సక్సెస్. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డిపిఓ సురేష్. సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్.

**శంషాబాద్. మార్చ్ 7 మన నేషనలిస్ట్ వాయిస్.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ సూచించారు. పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం జరిగిన పరిశుభ్రత కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ తో పాటు డిపిఓ సురేష్. ఎండిఓ మున్ని. మండల పంచాయతీ అధికారి రమేష్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా పాఠశాలలో వారు పర్యటించి పరిసరాలను శుభ్రం చేయించారు. అక్కడక్కడ ఉన్న మురికి చెట్లను చెత్త కుప్పలను తొలగించారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా పల్లెల్లో పరిశుభ్రత పెరగడంతోపాటు ప్రజలకు అవగాహన వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని మారుమూల ప్రాంతాల్లో సైతం పరిశుభ్రతను పాటించే విధంగా పంచాయతీ సిబ్బందిని పురమాయించడం జరిగిందని తెలిపారు . సర్పంచ్ తో పాటు పంచాయతీ సభ్యులందరూ యువకులు ఉండడంతో ఇక్కడ ఏ సమస్య లేకుండా ప్రత్యేక చొరవతో పరిశుభ్రతను కాపాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జితేందర్ రెడ్డి. ఉప సర్పంచ్ నందు ముదిరాజ్. మాజీ ఉప సర్పంచ్ గాదె రాజశేఖర్. పంచాయతీ సభ్యులు కృష్ణవేణి కిషోర్ గౌడ్. జిల్లా అంబికా శ్రీనివాస్. నిర్మల. చంద్రకాంత్. పరమేశ్వరి. కుమార్. ఆనంద్. సుమలత . కేశంపేట నవీన్ ముదిరాజ్. శాంతా. బాలకృష్ణ. స్థానిక నాయకులు జిల్లా జగదీశ్ ముదిరాజ్. ఎల్గని ఉదయ్ గౌడ్. బొద్దం కపిల్ దేవ్ . బొర్రా శేఖర్. శ్రీశైలం యాదవ్. గాదే రామ్మోహన్. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో విద్యార్థుల భద్రతపై విచారణ జరిపించాలి

- పంజాల రేవంత్- విద్యార్థి అదృశ్యానికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలి
- గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి
: బీసీ ఆజాదీ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్



**హుజూరాబాద్, మార్చి 07 మన నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ పట్టణంలోని బోర్నపల్లి మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇటీవల చోటుచేసుకున్న విద్యార్థి దాడి ఘటన మరియు అదృశ్యం పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని బీసీ ఆజాదీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు లిపంజాల రేవంత్ డిమాండ్ చేశారు.శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన గురుకులాలు ఇటువంటి ఘటనలకు నిలయంగా మారడం బాధాకరమని అన్నారు. విద్యార్థి అదృశ్యం కావడానికి కారణమైన మరియు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**ప్రభుత్వానికి ప్రధాన డిమాండ్లు:**

పక్కా భవనాలు: అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు వెంటనే సొంత పక్కా భవనాలను నిర్మించాలి. భద్రత: పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలి. కౌన్సిలింగ్: విద్యార్థులలో పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకు నిపుణులతో క్రమం తప్పకుండా మానసిక కౌన్సిలింగ్ నిర్వహించాలి.వసతులు: హాస్టల్ మరియు పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన కనీస వసతి సౌకర్యాలను మెరుగుపరచాలి.విద్యార్థులు తప్పుదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత గురుకుల విద్యాసంస్థలదేనని రేవంత్ గుర్తుచేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి పర్యవేక్షించాలని కోరారు.పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సింహాద్రి, భువనచారి, శివకుమార్, సుమంత్, తిరుపతి మరియు ఇతర విద్యార్థి సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఘనంగా ప్రారంభమైన బీజేపీ మండల ప్రశిక్షణ శిబిరాలు





పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026: దిశానిర్దేశం చేసిన రాష్ట్ర నాయకులు

సమర్థులైన కార్యకర్తలే లక్ష్యంగా.. బీజేపీ శిక్షణా తరగతులకు విశేష స్పందన

పంచ పరివర్తనలు, వికసిత్ భారత్ అజెండాతో క్షేత్రస్థాయికి బీజేపీ

కొణిజర్ల, నేలకొండపల్లి, ఖమ్మంలలో ఉత్సాహంగా బీజేపీ శిక్షణా కార్యక్రమాలు.

**ఖమ్మం, బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 07.**


ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ – 2026' మండల స్థాయి ప్రశిక్షణ శిబిరాలు శనివారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఖమ్మం రెండో పట్టణం, కొణిజర్ల, నేలకొండపల్లి మండలాల్లో ఈ శిక్షణా తరగతులకు శ్రీకారం చుట్టారు. సమర్థులైన కార్యకర్తలను తీర్చిదిద్ది, శక్తివంతమైన సంఘటనను నిర్మించడమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర శాఖ ఈ మహాభియాన్ ను ముందుకు తీసుకువెళుతోంది. ఈ నెల చివరి వరకు నిరంతరాయంగా కొనసాగనున్న ఈ శిక్షణా కార్యక్రమాలకు ఆయా మండలాల పరిధిలోని నాయకులు, ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతూ రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమాలకు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రశిక్షణ తరగతులు అత్యంత పవిత్రంగా, పార్టీ సంప్రదాయాల ప్రకారం ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతులకు ముందుగా నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అందరూ సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కొణిజర్లలో జరిగిన శిక్షణ తరగతులకు బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు హాజరయ్యారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వర్లు, గల్లా సత్యనారాయణ, మేకల నాగేందర్, మందడపు సుబ్బారావు , కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గుత్తా వెంకటేశ్వర్లు, నాయుడు రాఘవరావు, నున్నా రవికుమార్, వీరెల్లి రాజేష్, రవి రాథోడ్, విజయ రెడ్డి, శ్యామ్ రాథోడ్ , వేల్పుల సుధాకర్ తదితర ప్రముఖులు ఈ శిబిరాల్లో పాల్గొన్నారు. వీరంతా తమకు కేటాయించిన ప్రత్యేక అంశాలపై లోతైన విశ్లేషణలతో కూడిన శిక్షణను కార్యకర్తలకు అందించారు. ఈ శిక్షణా శిబిరాల్లో కార్యకర్తలకు రాజకీయ, సామాజిక, సైద్ధాంతిక అంశాలపై పూర్తి అవగాహన కల్పించేలా ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. ప్రధానంగా సమాజంలో తీసుకురావాల్సిన 'పంచ పరివర్తనలు' అనే అంశంపై ఈ తరగతుల్లో ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ అవగాహన, కుటుంబ చైతన్యం, పౌరుల విధులు వంటి కీలక విషయాల ఆవశ్యకతను వివరిస్తున్నారు. వీటితో పాటు బీజేపీ చరిత్ర–వికాసం, పార్టీ సైద్ధాంతిక భూమిక, కార్యపద్ధతి, భవిష్యత్తులో దృష్టి సారించాల్సిన కార్యవిస్తరణ, బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన మార్గనిర్దేశం చేస్తున్నారు. ఆధునిక కాలానికి అనుగుణంగా డిజిటల్ రంగంలో రాణించేందుకు సోషల్ మీడియా, ఐటీ సేవలు, నమో యాప్, సరళ్ యాప్ ల వినియోగంపై సాంకేతిక మెళకువలను సైతం ఈ మహాభియాన్ లో భాగంగా అందిస్తున్నారు.అంత్యోదయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి చేరేలా చూడటంలో కార్యకర్తల పాత్రను ఈ శిబిరాల్లో ప్రధానంగా వివరిస్తున్నారు. తద్వారా సమాజంలో అంత్యోదయ ద్వారా సంతుష్టతను ఎలా సాధించవచ్చో నాయకులు సోదాహరణంగా బోధించారు. అలాగే వికసిత్ భారత్ సాధనలో మన ముందున్న సవాళ్లు, ఆ దిశగా బీజేపీ పోషించాల్సిన కీలక పాత్ర, మీడియా సంబంధాలు తదితర సమకాలీన అంశాలపై విస్తృతమైన చర్చలు జరుపుతున్నారు. జాతీయవాద భావజాలాన్ని అట్టడుగు స్థాయికి తీసుకువెళ్లి, రాబోయే సవాళ్లను ధీటుగా ఎదుర్కొనేలా ప్రతి కార్యకర్తను ఒక సైనికుడిలా తీర్చిదిద్దేందుకు ఈ ప్రశిక్షణ శిబిరం ఒక బలమైన వేదికగా నిలుస్తోందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కార్యకర్తల వికాసమే పార్టీ వికాసమని నమ్ముతూ, ఈ నెలాఖరు వరకు జరిగే ఈ తరగతుల ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా నాయకత్వం అడుగులు వేస్తోంది.



## ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ కాపా మురళి కృష్ణ కు నియామక పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 07**


డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు గా నియమించిన తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డికి మరియు నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి లకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కు.ధన్యవాదాలు,కృత్ఞతలుతెలిపారు.కాంగ్రెస్ పార్టీ పటిష్ట పరచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా పాటు పడతానని, కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, కిషన్ లు పాల్గొన్నారు.



## ఘనంగా శని దేవత మందిర ప్రతిష్టాపన మహోత్సవం

**కరీంనగర్ మన నేషనలిస్ట్ వాయిస్**

కొమరం భీం జిల్లా లోని ఆసిఫాబాద్ నేషనల్ హైవే మార్గంలో స్థానిక నివాసి సిద్ధం శెట్టి సుహాసిని సంతోష్ ల ఆధ్వర్యంలో నిర్మించిన శని దేవత ఆలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణలతో , వివిధ పూజా, హోమ కార్యక్రమాలతో శని దేవతా ప్రతిష్టాపన వేడుకలు కన్నుల పండుగ గా నిర్వహించారు. దేవాలయ ప్రతిష్టాపన సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఆసిఫాబాద్ సర్పంచ్ బురుస పోచం ,సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ బృందం, వివిధ ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగస్తులు, న్యాయవాదులు ,కాంగ్రెస్ నాయకులు చిన్న మల్లన్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ,ఆర్యవైశ్య సమాజం జిల్లా అధ్యక్షులు రాజ కొండ నాగేశ్వరరావు , చల్వేర్ సత్యనారాయణ బృందం, రాష్ట్రీయ సంఘ ఆసిఫాబాద్ ఖండ వ్యవస్థ ప్రముఖ వేణుగోపాల్ ,ఆర్ఎస్ఎస్ సంపర్కు నాగుల శ్రీనివాస్ , పలువురు హిందూ సంస్థ నాయకులు , హిందూ బంధువులు , అశేష సంఖ్యలు తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఇట్టి శనిదేవత ఆలయాన్ని నిర్మించి హిందూ బంధువులకు దారాదత్తం చేసినందుకు సిద్ధం శెట్టి సుహాసిని సంతోష్ కుటుంబ సభ్యులకు జిల్లా ఆర్యవైశ్య సమయం శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## పాల్వాయి యోనాథన్ దశదిన కర్మ లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్మార్చి 07**

శనివారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు వరంగల్ క్రాస్ రోడ్ మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన పాల్వాయి యోనాథన్ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళ్ళు అర్పించి వారి పవిత్ర ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్ధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారితో పాటు మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన ఇమ్మాన్యేలు, మల్లేష్, రమేష్, మోషే, నాతనియేలు, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు న్యాయమూర్తి జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవివేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్ హాజరయ్యారు

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 7**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో కోర్టు భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవం గా జరిగింది ముఖ్య అతితి లుగా హైకోర్టు న్యాయమూర్తి జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవివేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్ హాజరయ్యారు. త్వరగా కోర్టు నిర్మాణం పూర్తి చేయాలనీ కాంట్రాక్ట్ కు సూచించారు అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన న్యాయమూర్తులను మంత్రాముగదుల్ని చేసింది. హైకోర్టు న్యాయ మూర్తులను సిరిసిల్ల జిల్లా కోర్టు న్యాయమూర్తులు సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తులను ఘనంగా సన్మానం శాలువా కప్పారు. సిరిసిల్ల బార్ అసోసియేషన్ తరపున హైకోర్టు న్యాయమూర్తులను సన్మానం మెమంటో ఇచ్చారు, అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదులసంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల న్యాయమూర్థులకు జ్ఞాపిక సన్మానం చేశారు. ఈ సందర్భంగా అందరు న్యాయవాదులకు హైకోర్టు న్యాయమూర్తులు రాజన్న సిరిసిల్ల న్యాయ మూర్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయమూర్తులు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం గా నిర్వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపెల్లి శ్రీనివాస్ కు జిల్లా లోని అన్ని మండలాల నుండి వచ్చి సహకరించిన పోలీసులకు కృతజ్ఞతలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపెల్లి శ్రీనివాస్ తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణి చేసిన - దార నవీన్

**మన నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 07**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి,దాతరుపల్లి ప్రభుత్వ పాఠశాల చదువుతున్న పదవ తరగతి 200 మంది విద్యార్థులకు కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర నాయకులు ధారా నవీన్ సహకారంతో మండల విద్యాశాఖ అధికారి శరద్ యామిని చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్లు,జమేటరీ బాక్స్, పెన్నులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న దారా నవీన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాటబత్తిని శ్రీనివాస్,వేముల నర్సింహా, డంగు నీరజ్,భాస్కర్,బబ్బి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి కల్లూరి మల్లేశం,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**మన నేషనలిస్ట్ వాయిస్ ఆలేరు మండలం మార్చి 07**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు సీపీఎం మండల కార్యాలయంలో శనివారం మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ,యాసంగి సీజన్ ప్రారంభంలో ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఎన్నికల కోడ్ పేరు చెప్పి కాలయాపన చేసి ఎన్నికల కోడ్ ముగిసిన ఇంత వరకు ఇవ్వకపోవడం వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళకు ఇస్తామన్న 2500 రూపాయలు ఇవ్వాలని,గత మూడు సంవత్సరాలుగా నూతన పింఛనులు మంజూరు చేయడం లేదని, అర్హులైన పేద ప్రజలకు పింఛను మంజూరు చేయాలని,రానున్న వేసవి కాలంలో గ్రామాలలో మంచి నీటి కొరత లేకుండా చూడాలని ప్రభుతాన్ని కోరారు.అలాగే గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను అధ్యయనం చేస్తూ మార్చి 8 నుండి,మార్చి 31 వరకు ఇంటింటికి సీపీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నాము అని, అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల కార్యదర్శి సభ్యులు సూదగాని సత్య రాజయ్య,జూకంటి పౌల్,నల్ల మాస తులసయ్య,పిక్క గణేష్,శంకర్ రావణ్, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ఉద్యోగుల ఆత్మగౌరవ ప్రతీక

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### టీఎన్జీవోస్ మహిళా విభాగం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 07**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన గోడ పత్రిక (పోస్టర్), కరపత్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా సాధికారత దిశగా టీఎన్జీవోస్ మహిళా విభాగం తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులందరినీ ఒకే వేదికపైకి చేర్చి, వారి సమస్యలపై చర్చించడంతో పాటు, ఒత్తిడితో కూడిన విధుల్లో ఉన్న వారికి ఆటపాటలతో ఉల్లాసాన్ని కలిగించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ వేడుకలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమ విశేషాలు: వేదిక: టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్, ఖమ్మం.తేదీ: మార్చి 8.ఉదయం 10.00 గంటలకు ముఖ్య ఉద్దేశం: మహిళా సాధికారతను చాటడం మరియు మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవడం.ప్రత్యేకతలు: మహిళా ఉద్యోగుల నైపుణ్యాలను ప్రదర్శించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు.పాల్గొన్న ముఖ్యులు:ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా నాయకత్వం మరియు మహిళా విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు:గుంటుపల్లి శ్రీనివాసరావు (టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు) జైపాల్ (టీఎన్జీఓ రాష్ట్ర కార్యదర్శి),వల్లపు వెంకన్న ( టిఎన్జీఓ జిల్లా ట్రెజరర్),రుక్మ రావు (హెచ్ డబ్ల్యూ ఓ ఫోరం అధ్యక్షుడు), శంకర్,లక్ష్మణ్ లలిత కుమారి (జిల్లాఉపాధ్యక్షురాలు)రాధికా రెడ్డి (జాయింట్ సెక్రటరీ) విజయ (కార్యవర్గ సభ్యురాలు) మృదుల (మహిళా విభాగం చైర్పర్సన్) సుబ్బమ్మ (కన్వీనర్)కోమలి, లక్ష్మి, అశ్విని,లీలాకుమారి, సునీత మరియు ఇతర నేతలు.ఈ వేడుకలకు జిల్లాలోని మహిళా ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని టీఎన్జీవోస్ మహిళా విభాగం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.





## ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ మన నేషనలిస్ట్ వాయిస్**

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు తారక హోటల్లో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్ , జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై బిసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరల జ్యోతి నరేందర్ , జిల్లా బీసీ మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవస్థానం సరస్వతి సత్తన్న గార్లకు శాల్వాలతో ఘనంగా సన్మానించారు.. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ మహిళా సంఘం లో పలు సామాజిక కార్యక్రమాలు , సావిత్రిబాయి పూలే జయంతి రోజున పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ తోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించి నటువంటి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరాల జ్యోతి నరేందర్ నేడు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా , జిల్లా బీసీ మహిళ ఆర్గ నైజర్ సెక్రెటరీ దేవసాని సరస్వతి సత్తన్న నేడు 38 వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొంది న సందర్భంగా వారికి ఘనంగా సన్మానించారు.. వారు ఇంక ఉన్నత పదవులతో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించి మహిళా అభ్యుదయానికి ఆదర్శప్రాయంగా నిలవాలని , అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు వారికి తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్న కృష్ణ , బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి , యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్ , జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ , బోయిని ప్రశాంత్ , బియ్యని తిరుపతి తోపాటు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..



## పెనుగొలను లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**గంపలగూడెం, మన నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి**

గంపలగూడెం మండలం పెనుగొలను సహకార సంఘంలో శనివారం శిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ మహిళాలు సావిత్రిబాయి పూలే, సరోజినీ నాయుడు, ఇందిరాగాంధీ మొదలైన చిత్రపటాలు పట్టుకొని ప్రదర్శన నిర్వహించారు. సాయిబాబా కమిటీ సభ్యులు వివిధ రంగాలకు చెందిన మహిళాలకు శాలువా కప్పి సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను విశ్రాంత ఎం ఈఓ.వి.శేషి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా కమిటీ అధ్యక్షులు వూటుకూరు నారాయణరావు, సహకార సంఘ కార్యదర్శి నామా నరసింహారావు, గ్రంథాలయ అధికారి తెనాలి వెంకటేశ్వరరావు,విశ్రాంత ప్రిన్సిపాల్ వెదురు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం రైతు ముర్రం సత్తిబాబుకు అవార్డు

### BOW Ê ARROW ఆధ్వర్యంలో అవగాహన సదస్సు NIPHM వేదికగా

### తెలంగాణ వ్యవసాయ డైరెక్టర్ యాస్మిన్ పాషా చేతుల మీదుగా సత్కారం

**మన నేషనలిస్ట్ వాయిస్/దుమ్ముగూడెం**


హైదరాబాద్, రాజీవ్ నగర్ ప్రాంతంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (NIPHM) సంస్థ సహకారంతో దీూఔ Ê ARROW (చీ+ూ) ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం నిమ్మలగూడెం గ్రామానికి చెందిన రైతు ముర్రం సత్తిబాబు ప్రత్యేక అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును తెలంగాణ వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీమతి ఎస్.కే. యాస్మిన్ పాషా (IAS) అందజేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న BOW Ê ARROW సంస్థ చైర్మన్ శ్రీ జు. సదాశివరావు కూడా అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో BOW Ê ARROW సంస్థ జజుూ ౧. మణికంఠ గారు, ఖ. శబరిష్ గారు, ఖ. క్రాంతి కుమార్ (జూ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అవలంబించి ఆరోగ్యకరమైన పంటలను పండించాలని సూచించారు.ఈ అవగాహన సదస్సుకు పలువురు రైతులు, వ్యవసాయ నిపుణులు మరియు సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.




## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ పివిడిఎల్ నరసింహారావు

**గంపలగూడెం, మన నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులందరూ చక్కగా చదువుకొని తమ తమ తరగతులలో ఎక్కువ మార్కులు సాధించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి గంపలగూడెం మండల విద్యాశాఖ అధి కారి పి వి డి ఎల్ నరసింహారావు అన్నారు. పాఠశాలల వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం నాడు ఎంఈఓ నరసింహారావు లింగాల జడ్పీహెచ్ స్కూలును తనిఖీ చేశారు. పాఠశాల లో తరగతుల వారీగా పరిశీలన, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ పరిశీలించి తదుపరి రిజిస్టర్ మరియు రికార్డ్స్ పరిశీలించి, రిజిస్టర్లు ఏ విధంగా మైంటైన్స్ చేయాలో ఉపాధ్యాయులకు ఎంఈఓ వివరించారు. వచ్చే సంవత్సరానికి ఇయర్ రోలింగ్ 40% పెంచాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల విద్యార్థుల అవసరాల కు కావలసిన వస్తువులను, పాఠశాలకు కావలసిన వాటర్ ప్లాంట్, సోలార్ ఫెన్సింగ్ , క్లాస్ రూమ్ కన్స్ట్రక్షన్ మొదలగు వాటికి డొనేట్ చేసిన గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే గు ల్లపూడి గ్రామ పాఠశాలలను కూడా ఎంఈఓ సందర్శించి ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికిరణ్, ఎల్బీ సాగర్, సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్,గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

### ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్స్ విడుదల

**కరీంనగర్ మన నేషనలిస్ట్ వాయిస్**

దేశం కోసం ప్రాణాలర్పించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వర్ధంతి పురస్కరించుకొని గీతా భవన్ చౌరస్తాలో వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. ఆనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ. షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలకు అనుగుణంగా నేటి విద్యార్థులు,యువత పయనుంచడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను,చెడు అలవాట్లను విడనాడాలని వారు పిలుపునిచ్చారు. కుల,మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలుకన్నాడని వారు అన్నారు. మతోన్మాద ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర చంచాల మురళి పెనుమల్ల భాస్కర్ అవినాష్ రాజేష్ ఎండి రెహాన్ ఎస్ అరవింద్ కే సాగర్ ఎస్ మనోజ్ ఎస్ శివరాం గౌతమ్ అనిల్ సాయి ప్రణీత్ అనిల్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.




## పెద్దవాగులో కెమికల్ కాలుష్యం

### ప్రజల ఆగ్రహం దుర్వాసనతో ఊపిరి సలపని వైనం

### అనారోగ్యం బారిన స్థానికులు

### తక్షణమే చర్యలు తీసుకోవాలి: కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలాపురం నాగరాజు డిమాండ్

**పటాన్చెరు / మన నేషనలిస్ట్ వాయిస్:**



సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దవాగులో రసాయన వ్యర్థాల ప్రవాహం స్థానిక ప్రజల పాలిట శాపంగా మారింది. రామేశ్వరం బండ, బచ్చుగూడెం గ్రామాల ఆనుకుని ప్రవహించే ఈ వాగు నుండి వెలువడుతున్న భరించలేని కెమికల్ వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలాపురం నాగరాజు తీవ్రంగా స్పందించారు. ముఖ్యంగా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల తర్వాత ఈ ప్రాంతంలో పరిస్థితులు అధ్వాన్నంగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. వాగు నుండి వచ్చే గాఢమైన రసాయన వాసన వల్ల కళ్లు మండటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే రాత్రి వేళల్లో కొన్ని పరిశ్రమలు అక్రమంగా రసాయన వ్యర్థాలను వాగులోకి వదులుతున్నాయని ఆయన మండిపడ్డారు.పెద్దవాగులోకి రసాయన వ్యర్థాలు ఎక్కడి నుండి విడుదల అవుతున్నాయో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు వెంటనే గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతోచెలగాటమాడుతున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని కోరారు.

## ఖమ్మం డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసిన టీజీఎస్ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ సోలోమన్

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 07**

ఖమ్మం: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కరీంనగర్ జోన్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ ఖమ్మం డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలోని వివిధ విభాగాలను సందర్శించి ఉద్యోగులతో మాట్లాడారు. డిపో అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు.ఖమ్మం డిపోలోని ఉద్యోగులు అందరూ కష్టపడి పని చేసి డిపోను లాభాల బాటలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తే సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.అనంతరం ఖమ్మం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్‌లను పరిశీలించారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బస్సుల రాకపోకలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఇక ఖమ్మం డిపో గ్యారేజీలో మెకానిక్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'టీమ్20' సభ్యులతో సమావేశమై డిపో లాభనష్టాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం డిపో మేనేజర్ శివ ప్రసాద్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## దాసోహం కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు

**సుల్తానాబాద్ మార్చి-07 మన నేషనలిస్ట్ వాయిస్**


సుల్తానాబాద్ పట్టణ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు దాసోహం వెంకటేశ్వర్లు తల్లి దాసోహం సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మీడియా కన్వీనర్ పల్లి రాకేష్, దాసోహం శ్రీనివాస్, దాసోహం అనిల్,దాసోహం సంతోష్ తదితరులు పాల్గొన్నారు..




## కొత్తపేట గ్రామాభివృద్ధికై గ్రామ సభ

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,మార్చి 7.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీలో గ్రామ కార్యదర్శి అలీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ నాయక్ అధ్యక్షతన గ్రామ సభ శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారంపై గ్రామ ప్రజలతో విస్తృతంగా చర్చించారు.గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని సభలో నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని,ఒకొక్క సమస్యను విడతల వారీగా పరిష్కరిస్తామని,గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావు వీరభద్రరావు,డాక్టర్ ఉస్మాన్,ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.




## మహిళా దినోత్సవాన కొత్తపేటలో మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం..!

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,మార్చి 7.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో మహిళా వార్డు సభ్యులను,సూపర్ వైజర్లను,ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు,హెల్పర్స్ ను పంచాయతీ మహిళా సిబ్బంది నీ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను కల్పించిందన్నారు.మహిళలు పురుషులతో పోటీపడి అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయం అని తెలిపారు.



## ఆదర్శ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళల దినోత్సవ వేడుకలు

**నెక్కొండ 07 మార్చి మన నేషనలిస్ట్ వాయిస్**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అంతర్జాతీయ మహిళల దినోత్సవము పాఠశాల ప్రిన్సిపాల్ రవిశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలంటే పురుషునిలో సగభాగమని, అర్ధనారీశ్వరులని అన్నారు. మహిళలకు గౌరవం, గుర్తింపు, ఆర్థిక, రాజకీయ, సామాజిక, కుటుంబ బాధ్యతతో పాటు పురుషులతో సమానంగా చదువు, సమానమైన వేతనము కల్పించడం మహిళలకు ఇచ్చే గౌరవమని అన్నారు. సహనానికి, ఓర్పుకు మారు పేరు స్త్రీ అని, ఓర్పును సహనాన్ని పరీక్షిస్తే మహాకాళిలా దండిస్తుందనీ అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయుల బృందం మహిళ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## బయ్యారంలో జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,మార్చి 7.**

బయ్యారం గ్రామపంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ ఆకస్మికంగా పర్యటించారు.గ్రామంలో తాగునీరు,పారశుద్య పనులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వీధుల్లో చెత్త చెదారం,పాలతీన్ కవర్లు వేయకూడదని సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ కి దిశనిర్దేశం చేశారు.గతంలో చేసిన పనులకి సంతృప్తి వ్యక్తం చేసి రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో తాగునీరు సమస్యలు రాకుండా చూసుకోవాలని,ప్రతి రోజు శానిటేషన్ పనులు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని,వాటికి కావాల్సిన నిధులు ప్రభుత్వం నుండి మంజూరు అవుతాయాని సర్పంచ్ శాంతి,సెక్రెటరీ శ్రీధర్ కీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్ ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,ఎంపీవో చంద్రమోహన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఖానాపూర్ ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన నిర్మల్ నూతన అడిషనల్ కలెక్టర్

**జన్నారం7మార్చి (మన నేషనలిస్ట్ వాయిస్)**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ ని శనివారం నిర్మల్ నూతనఅడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు (ఐఏఎస్) మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు పూలబొకే అందజేసిశుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అబివృద్దికి కలిసి పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



## తురక కాశ రుణాలకు గడువు పెంచాలి

### - టికే ఎస్ ఎస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి.

**ఆత్మకూరు: నేషనలిస్ట్ వాయిస్ మార్చి 7.**

తురక కాశ బండ కార్మికులకు పనిముట్లు, జనరేటర్ రుణ దరఖాస్తులకు మరో వారం గడువు పొడిగించాలని తెలంగాణ తురక కాశ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి ప్రభుత్వాన్ని కోరారు. సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఇమామ్ పాషా అధ్యర్థిత రాష్ట్ర కమిటీ సభ్యులు శుక్రవారం సచివాలయంలో మైనార్టీ శాఖ మంత్రి ముహమ్మద్ అజారుద్దీన్‌కు మెమోరెండం సమర్పించారు. సయ్యద్ వలి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల తురక కాశ కార్మికులు ఉన్నారని, గత వారం ప్రభుత్వం ఇచ్చిన గడువులో కుల సర్టిఫికెట్లు, ఆన్‌లైన్ దరఖాస్తుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. "మరో వారం గడువు పొడిగిస్తే పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరుతుంది. అలాగే, 5,000 పనిముట్లు, జనరేటర్ యూనిట్లు కేటాయించాలి" అని మంత్రిని విజ్ఞప్తి చేశారు. గత 10 సంవత్సరాలు మునుపటి ప్రభుత్వాలు తమకు ప్రత్యేక రుణాలు కల్పించలేదని, కానీ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ సానుకూలంగా స్పందించి, "అన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ హైదర్ (సిద్దిపేట), షేక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.



## "సాకేరా"లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన,లో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**జన్నారం 7 మార్చి (మన నేషనలిస్ట్ వాయిస్)**

సోనాల మండలంలోని సాకేరా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని నాయకులను కోరగా, సందర్భంగా గజేంద్ర మాట్లాడుతూ ఆలయాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.







## మహిళా దినోత్సవ సందర్భంగా పలువురికి సన్మానం

### - పిఆర్ టియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గాయత్రి.

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,మార్చి 7.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మండల వ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష కృషి చేసిన అంగన్వాడీ టీచర్ అమల,వర్కర్ కల్పన,కరాటే టీచర్ దివ్య,ఎల్లమ్మ,ఉపేంద్ర, పద్మ,ఉప్పలమ్మా,కోటమ్మ,టైలర్ సుభద్రతో పాటు ఆర్టిసి కండక్టర్ నుపిఆర్ టియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ యద్దనపూడి గాయత్రి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మహిళల సంక్షేమం,సాధికారతను ఈ సందర్బంగా వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం లక్ష్మనరావు,రమణమ్మ,సునీత, కరుణ,లావణ్య,మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



## వెంకన్న మృతి హమాలీ యూనియన్ కీ తీరని లోటు

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,మార్చి 7.**

బయ్యారం మండల సిఐటియు హమాలీ కామ్రేడ్ రామగిరి వెంకన్న అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు.వెంకన్న కుటుంబ సభ్యులకు సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న,కో కన్వీనర్ అంగిరేకుల నాగేశ్వరరావు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మృతదేహం పై ఎర్రజెండా కప్పి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.వెంకన్న మరణం సిఐటియు సంఘానికి వారి కుటుంబానికి తీరని లోటని సిఐటియు మండల కన్వీనర్ వల్లల వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ కామ్రేడ్స్ వెన్ను మోహన్, రాయబారం అప్పయ్య, వేముల సోమిరెడ్డి,నాగయ్య,రాము, సురేష్,రామిరెడ్డి, అంజయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656